


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 23-04-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 193 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## శ్రీలంకలో ఎమర్జెన్సీ

- దాడుల్లో స్థానిక ఉగ్రవాద సంస్థ
- అంతర్జాతీయ సంస్థల హస్తం ఉండొచ్చు
- అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన





కొలంబో: వరస బాంబు పేలుళ్లతో దద్దరిల్లిన శ్రీలంకలో సోమవారం అర్ధరాత్రి నుంచి జాతీయ అత్యవసర పరిస్థితి అమల్లోకి వచ్చింది. దీనికి సంబంధించిన అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన కార్యాలయం ఓ ప్రకటన చేసింది. పోలీసులు, త్రివిధ దళాలు ప్రజా భద్రతను పర్యవేక్షిస్తాయని దానిలో వెల్లడించింది. ఈస్టర్ సండే రోజున జరిగిన పేలుళ్లలో 290 మంది సాధారణ పౌరులు మరణించగా.. 500 తరువాయి 2లో..

## దేశభద్రత విషయంలో

# దృఢత్వత ప్రధానం

- కఠినమైన నిర్ణయాలు తీసుకోక తప్పదు
- 2014కు ముందు మన దేశ పరిస్థితి ఇదే
- మాకు అధికారం కట్టబెట్టాక చర్యలు మారాయి
- ప్రధాని నరేంద్ర మోదీ



దిల్లీ: శ్రీలంకలో జరిగిన ఉగ్రదాడిని ఉద్దేశించి ప్రధాని నరేంద్రమోదీ కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలకు దిగారు. ప్రస్తుతం అక్కడ నెలకొని ఉన్న పరిస్థితే 2014లో తాము అధికారంలోకి రాకముందు భారత్‌లో ఉండేదన్నారు. మహారాష్ట్రలోని డిండోరిలో పర్యటించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆదివారం శ్రీలంకలో చర్చిలు, పలు హోటళ్లలో జరిగిన బాంబు దాడులకు 290 మంది బలయ్యారు.

ఆదివారం శ్రీలంకలో బాంబు పేలుళ్లు సంభవించాయి. తరువాయి 2లో..



## కోడ్‌నెపంతో పాలన కుంటుపడొద్దు

- ప్రజా సమస్యలపై దృష్టిసారించండి
- ఓటింగ్ సరళి, ఈవీఎంల పనితీరుపై చర్చ
- శ్రీలంకదాడిలో మృతులకు ఆత్మశాంతికలగాలి
- ప్రజావేదికలో చంద్రబాబు సమీక్ష

అమరావతి: ఎన్నికల కోడ్ నెపంతో రాష్ట్రంలో పరిపాలన కుంటుపడకూడదని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నికలు ముగిశాయని పాలనపై దృష్టి పెట్టకపోతే ప్రజలు ఇబ్బంది పడతారని చెప్పారు. ఉండవల్లిలోని ప్రజావేదికలో తెదేపా ప్రజాప్రతినిధులతో ప్రజా సమస్యలు, తాగునీటి ఎద్దడిపై

## నా వ్యాఖ్యలను తప్పుపట్టొద్దు

- కోర్టును వివాదాల్లోకి లాగొద్దు
- కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ



దిల్లీ: తనపై నమోదైన కోర్టు ధిక్కరణ కేసులో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. రఫేల్ తీర్పుపై తప్పుగా వ్యాఖ్యానించినందుకు ఆయన విచారం వ్యక్తం చేశారు. ఎన్నికల తరువాయి 2లో..

## ఓట్ల లెక్కింపునకు సిద్ధంకండి

- రిటర్నింగ్ అధికారులకు తగు సూచనలు
- జిల్లా ఎన్నికల అధికారి కె.భాస్కర్



విశాఖపట్నం: సార్వత్రిక ఎన్నికలకు సంబందించి మే నెల 23న జరగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని అన్ని నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సూపర్ వైజర్లు తదితర సిబ్బంది జాగ్రత్తగా పూర్తి అవగాహనతో విధులను నిర్వహించాల్సిందిగా జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కె.భాస్కర్ ఆదేశించారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో అసెంబ్లీ మరియు పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికలకు సంబందించి ఓట్ల లెక్కింపు పై సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 11న జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా నిర్వహించడం జరిగిందని, అదే విదంగా ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని కూడా జాగ్రత్తగా పూర్తి అవగాహనతో చేపట్టాలన్నారు. ఆంధ్రయూనివర్సిటి ఇంజనీరింగు కాలేజి లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్లలలో సంబంధిత నియోజక వర్గ ఆర్ ఓలు, ఎ ఆర్ ఓ లు వారం రోజులు ముందుగానే అన్ని రకాల మౌలిక సదుపాయాలతో ఏర్పాట్లను సిద్దం చేసుకోవాలన్నారు. మే 20వ తేదీ నాటికి శత శాతం సిద్ధంగా వుండాలన్నారు. వారికి నిర్దేశించిన కౌంటింగ్ టేబుల్స్ ఇన్ చార్జిలు జాగ్రత్తగా పరిశీలించుకొని ఎక్కడ ఎటువంటి తేడా లేకుండా చూడాలని తరువాయి 2లో..






## అన్నవరం దేవస్థానానికి ఐఎస్‌వో గుర్తింపు

- రెండు విభాగాల్లో సర్టిఫికెట్ అందించిన సంస్థ
- హర్షాతిరేకాల్లో ఆలయ ధర్మకర్తల మండలి, అధికారులు
- భక్తులకు ఇంకా మెరుగైన సేవలందిస్తాం

అన్నవరం: ఆంధ్రప్రదేశ్‌లో మరెక్కడా లేని విధంగా అన్నవరం ఆలయంలో గోధుమ నూక ప్రసాదానికి ఆహార భద్రత, నాణ్యతా ప్రమాణాల విభాగంలో ఐఎస్‌వో గుర్తింపు దక్కింది. తూర్పుగోదావరి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం సత్య నారాయణస్వామి దేవస్థానానికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. సత్య దేవుని ప్రసాదంతో పాటు, ఆలయంలో అందుతున్న సేవలకు గాను రెండు విభాగాల్లో అంతర్జాతీయ తరువాయి 2లో..

## బంగారం తరలింపులో మా బాధ్యత లేదు

### పిఎన్‌బీదే

**టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్**



తిరుమల: బంగారం తరలింపు విషయంలో పూర్తి బాధ్యత పంజాబ్ నేషనల్ బ్యాంక్‌దేనని తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ అన్నారు. బంగారం ఎలా తరలిస్తారు? ఏ వాహనంలో తీసుకొస్తారు? వంటి వివరాలతో తమకు సంబంధం లేదని చెప్పారు. బంగారం తరలింపు వివాదంపై ఆయన సోమవారం మీడియాతో తరువాయి 2లో..



# విద్యాప్రకాశనందగిరి స్వామిజీ చిరస్మరణీయులు



జ్యోతిని వెలిగించి శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామిజీ వారి జయంతిని ప్రారంభిస్తున్న దృశ్యం

విశాఖపట్నం : వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితి కమిటీ వారి ఆధ్వర్యంలో పూజ్య సద్గురు శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామిజీ వారి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించినాము. ఈ కార్యక్రమాన్ని శ్రీ గీతా ప్రచార సమితి అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు స్వామి వారి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన భక్తులనుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ కృష్ణ పరమాత్ముడు ప్రసాదించినటువంటి భగవద్గీతలో గల సమగ్ర సారాంశాన్ని తన ప్రవచనముల ద్వారా భక్తులకు అందించి ప్రతి ఒక్కరిలోనూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చిన మహనీయులుగా వెలుగొంది ప్రవచనా చక్రవర్తిగా విద్యాప్రకాశానందగిరి స్వామిజీ భక్తుల హృదయాలలో చిరస్మరణీయులుగా నిలిచిపోయారని తెలిపారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ తన ప్రవచనం ద్వారా విద్యాప్రకాశానంద గిరిస్వామి వారి ఆధ్యాత్మిక సేవలను కొనియాడి ఆధ్యాత్మిక చింతన ద్వారా పొందేటటువంటి అంతరింగక ఆనందాన్ని భక్తులకు తెలిపారు. శ్రీ గీతా ప్రచార సమితి సభ్యులు సామూహికంగా సంపూర్ణ భగవద్గీత శ్లోకాలను పారాయణం చేసినారు. ఈ కార్యక్రమంలో శ్రీ గీతా ప్రచార సమితి అధ్యక్షులు సిహెచ్. విశ్వేశ్వరరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, శ్రీ గీతా ప్రచార సమితి ప్రధాన కార్యదర్శి పి.జగన్మోహన్‌రావు, కార్యదర్శి ఎం.వనజాదేవి, కోశాధికారి జి.వి.ఆర్.ప్రసాద్, జి.లక్ష్మీకాంతం, పి.ఆదిలక్ష్మి, బి.సరళ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. విచ్చేసినవారందరికీ తీర్థప్రసాదములు, అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది.

## పాడిరైతుల అభివృద్ధే హెరిటేజ్ డెయిరీ ధ్యేయం



అచ్యుతాపురం : పాడి రైతుల అభివృద్ధే హెరిటేజ్ డెయిరీ ద్యేయమని అచ్యుతాపురం శాఖ హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేష అన్నారు.

చోడపల్లి అమ్మవారు పండుగ సంద ర్భంగా ఆయన రామన్నపాలెం గ్రామంలో 62 మంది పాడిరైతులకు ఒకొక్కరికి 2 కేజీల శనగ పప్పును పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని డెయిరీల కంటె హెరిటేజ్ డెయిరీ అదిక ధరలను చెల్లిస్తూ పాడి రైతుల అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. పాడిరైతుల పిల్లలు 10వ తరగతిలో 90 పైన మార్కులు వస్తే వారికి రూ.2000 లు స్కాలర్ షిప్ డెయిరీ అంది స్తుందన్నారు.

## మజ్జిగ చలి వేంద్రం ప్రారంభం



మజ్జిగ చలి వేంద్రం ప్రారంభిస్తున్న మండల విద్యా శాఖాధికారి అచ్యుతరావు

చోడవరం : చోడవరం ఎం.ఆర్.సి. భవనం వద్ద విశ్రాంత ఉపాధ్యాయుడు జుంజూరు అప్పారావు తన కుమారుని వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని సోమవారం మండల విద్యా శాఖాధికారి ఎం.అచ్యుతరావు ప్రారంభించారు.

స్దానిక భవిత కేంద్రం వద్ద గతేడాది జుంజూరు అప్పారావు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎం.ఈ.ఒ. మాట్లాడుతూ మండలంలోని కె.కోలనీ పాఠశాలలో హెచ్.ఎం.గా పనిచేసి రిటైర్మంటు అయిన అప్పారావు తన కుమారుడు స్వర్గీయ జుంజూరు రవి శంకర్ జ్ఞాపకార్థం చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రజల కొరకు ఎవ్వరైనా మంచి పనులు చేస్తే, అందరూ వారిని తప్పకుండా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు జుంజూరు అప్పారావు, గోవిందమ్మ కోలనీ పాఠశాల హెచ్.ఎం. ఎం.వి.స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికల వెల్ వన్ మరియు వీఎమ్ ఆర్‌డిఏ బసంత్ కుమార్ మొద లగు ప్రముఖులు సోమవారం సాయంత్రం దర్శించు కున్నారు. సింహగిరికి చేరుకున్న ఆయనకి ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగ తం పలుకగా, బేడా ప్రదిక్షణ కప్పస్థంబ ఆలింగనం అనం తరం అంతరాలయంలో అర్చక స్వాములు వీరి గోత్రనామ ములతో ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకున్నవీరికి ఆలయ వైదికులు వేద అశీర్వచనం పలుకగా ఆలయ ఏ ఈఓఆర్‌విఎస్ ప్రసాద్ వీరికి స్వామి వారి చిత్ర పటం ప్రసా దములు అందజేశారు.

## "బడిబాట'ను విజయవంతం చేయండి

-ఎంఈఒ పి.అచ్యుతరావు



ఉపాధ్యాయులతో సమావేశమైన ఎంఈఒ

చోడవరం : ప్రభుత్వ విద్యాశాఖ, సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న " బడి బాట " కార్యక్రమాన్ని మండల ఉపాద్యాయులు అందరు విజయవంతం చేయాలని ఎం.ఈ.ఒ. పి.అచ్యుతరావు ఆదేశించారు. స్దానిక ఎం.ఆర్.సి. భవనంలో సోమవారం ఆయన మండల ఉపాధ్యా యులతో అత్యవసరంగా సమావేశమయ్యారు.

ఈ సందర్బంగా ఎం.ఈ.ఒ మాట్లాడుతూ ఈ నెల 22 నుండి 30 వరకు నిర్వహించే సర్వేలో 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాలలోపు విద్యార్దుల వివరాలు సేకరించాలన్నారు. అలాగే చదువు మద్యలో ఆపేసిన వారు, ఇప్పటి వరకు పాఠశాలలో చేరని వారి వివరాలు సేకరించి, వాటిని బడికి పోదాం యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ సందర్బంగా సి.ఆర్.పి.లు, ఐ.ఇ. ఆర్.టి.లు, కె.జి.బి.వి. సి.ఆర్.టి.లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కె.వి.ఎం.నాయుడు, రాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## హిందీ ఉత్తరార్ధ, మద్యమ పుస్తకాలు పంపిణీ



భీమునిపట్నం : భీమిలి ఆదర్శ హిందీ ప్రేమి మండలి సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు హిందీ ఉత్తరార్ధ, మద్యమ పుస్తకాలను భీమిలి డివిజన్ తెలుగుదేశం పార్టీ అద్యక్షులు గంటా నూకరాజు అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి మన జాతీయ భాష అయిన హిందీని నేర్చుకోవాలని, హిందీ యొక్క ప్రాముఖ్యత చాలా అవసరమనే సహుద్దేశ్యముతో హిందీ ప్రేమి మండలిని అద్యక్షులు కె.ఎస్. ఆర్.కృష్ణారావు మాస్టర్ స్థాపించారని అన్నారు. పిల్లల భవిష్యత్తును చక్కదిద్దడం కోసం కృష్ణారావు మాస్టర్ పదవీ విరమణ చేసినప్పటికి సొశీత ఖర్చులతో పుస్తకాలు కొనడం, పేద విద్యార్థులకు పీజులు కట్టడంతో పాటు ప్రయాణ ఖర్చులు విద్యార్థులకు ఇస్తున్నారని. ఇంతటి సేవ చేస్తున్న కృష్ణారావు మాస్టర్ ఆదర్శంగా నిలిచారని అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు చురకల రమణ, గూడుపు రాజు, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మొట్టమొదటి 'ఒఆర్ఎస్' చలివేంద్రాన్ని ప్రారంభించిన సిఆర్‌పిఎఫ్




విశాఖపట్నం : బాలల హక్కుల రక్షణ, వారి సంక్షేమానికి విశాఖలో విశేష సేవలందిస్తున్న ఛైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సిఆర్‌పిఎఫ్) రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా విశాఖనగరంలో మహారాణిపేట క్రిష్ణానగర్‌లో ఓఆర్ఎస్ (ఓరల్ డీ హైడ్రేషన్ సొల్యూషన్) చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఛైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాంర చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం గొండు శీతారాం మాట్లాడుతూ క్రిష్ణానగర్‌కు చెందిన ది సెన్సిటివ్ న్యూరో సైకియాట్రీ క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.రమేష్‌బాబు సహాయ సహకారాలతో వేసవి చివరాంతం వరకు వినూత్నంగా ఓఆర్ఎస్ ద్రావణంతో చలివేంద్రాన్ని నిర్వహించతలపెట్టామన్నారు. ఈ చలివేంద్రంతో విశాఖ జిల్లాతో పాటు రాష్ట్రానికి ఆనుకుని వున్న ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్, కర్నాటక, తెలంగాణాల నుండి నిత్యం వందలాదిమంది రోగులు కెజిహెచకు అలాగే వివిధ మెడికల్ సెంటర్లకు వైద్య చికిత్సలు, పరీక్షల నిమిత్తం వచ్చే బాలలు, పెద్దలందరికి ఎంతో ఆరోగ్య ప్రదాయనిగా భావించి, రాష్ట్రంలో వినూత్నంగా ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ది సెన్సిటివ్ న్యూరో సైక్రియాట్రీ క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్ డా.బి.రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రయాణికులకు అను గుణంగా స్వచ్ఛమైన నీటితో అందించి, రోగులు, వారి బంధువులు, బాలలకు ఎంతో ఉపయుక్తంగా వుంటుందనే సంకల్పంతో నెలకొల్పామన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.కుమార్, కార్యదర్శి కె.ఎల్లయ్య, ఆసుపత్రి సిబ్బంది, విజయలక్ష్మి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## దేశభద్రత విషయంలో దృఢత్వం ప్రధానం

ఈస్టర్ రోజున వందల సంఖ్యలో అమాయకులు మృతి చెందారు. ఆ సమయంలో వారందరూ ప్రార్థనల్లో పాల్గొన్నారు. 2014కు ముందు భారత్‌లో ఇలాంటి పరిస్థితే నెలకొని ఉంది. రోజు విడిచి రోజు దేశంలో ఏదో ఒక మూలన పేలుళ్లు జరుగుతూనే ఉండేవి అని పుణె, ముంబయి, గుజరాత్‌లో జరిగిన దాడులను ఉద్దేశించి మోదీ కాంగ్రెస్ మీద విమర్శలు చేశారు. పాకిస్థాన్ ప్రేరిత ఉగ్రవాదం మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదంటూ కాంగ్రెస్, ఎన్‌సీపీ మీద విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, ఎన్‌సీపీ తాము అనుభవజ్ఞులమని చెప్పుకొంటాయి. దాడులు జరిగినప్పుడు సంతాప సభలు నిర్వహించడం, ప్రపంచ వేదికల మీద పాకిస్థాన్ గురించి ఫిర్యాదులు చేయడం మాత్రమే చేసేవారు అని ఎద్దేవా చేశారు.

తాను ప్రధాని అయ్యాక పరిస్థితులు చాలా మారిపోయాయన్నారు. ఈ చౌకీదార్‌కు అధికారం కట్టబెట్టాక, పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం మీద దాడి చేశాం. ప్రస్తుతం జమ్మూకశ్మీర్‌లోని కొన్ని జిల్లాల్లో మాత్రమే ఉగ్రవాదం కనిపిస్తోంది అని వెల్లడించారు. దేశ భద్రత విషయంలో తాము కఠినంగా వ్యవహరిస్తామని, తమది దృఢమైన ప్రభుత్వమని మోదీ వివరించారు.

## శ్రీలంకలో ఎమర్జెన్సీ

మందికి పైగా గాయపడ్డారు. ఉగ్రవాదాన్ని నియంత్రించే ముందస్తు చర్యల్లో భాగంగా ప్రభుత్వం సోమవారం అర్ధరాత్రి నుంచి దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితి విధించాలని నిర్ణయించిందని అధ్యక్షుని కార్యాలయ మీడియా విభాగం ఇప్పటికే ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ చర్యలు కేవలం ఉగ్రవాద నియంత్రణకు మాత్రమే పరిమితమవుతాయని, దీని వల్ల ప్రజల భావవ్యక్తీకరణ స్వేచ్ఛ మీద ఎలాంటి ప్రభావం ఉండదని వెల్లడించింది.

ఇదిలా ఉండగా ఈ దాడుల వెనక స్థానిక ఉగ్రసంస్థ నేషనల్ తౌవీత్ జమాత్ సంస్థ హస్తం ఉండొచ్చని అనుమానిస్తున్నట్లు శ్రీలంక ఆరోగ్య శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రతినిధి రజితా సేనరత్నే వెల్లడించారు. ఆ బాంబు దాడుల్లో పాల్గొన్న ఆత్మాహుతి సభ్యులందరూ శ్రీలంకకు చెందిన వారిగా అనుమానిస్తున్నామని తెలిపారు. ఈ దాడులకు సంబంధించిన ఏప్రిల్ 4న అంతర్జాతీయ నిఘా సంస్థలు హెచ్చరించాయి. ఏప్రిల్ 9న దీనిపై ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు సమాచారం అందించాం అని ఆయన పేర్కొన్నారు. అలాగే ఈ ఉగ్రదాడుల వెనక అంతర్జాతీయ సంస్థల హస్తం ఉండొచ్చు అని అభిప్రాయపడ్డారు.

***శ్రీలంక పేలుళ్లు.. 290కి చేరిన మృతులు***

***500 మందికి గాయాలు.. మృతుల్లో ఆరుగురు భారతీయులు***

**పోలీసుల అదుపులో 24మంది అనుమానితులు**

శ్రీలంక వరుస బాంబు పేలుళ్ల ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. సోమవారం ఉదయానికి ఈ సంఖ్య 290కి చేరినట్లు అధికారులు వెల్లడించారు. మరో 500 మందికిపైగా ఇంకా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఈ దాడులతో సంబంధం ఉన్న మొత్తం 24 మంది నిందితుల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు భద్రతా కారణాల దృష్ట్యా ఆదివారం దేశవ్యాప్తంగా విధించిన నిరవధిక కర్ఫ్యూను ఎత్తివేస్తున్నట్లు శ్రీలంక ప్రభుత్వం ప్రకటించింది. శ్రీలంక ఎయిర్‌పోర్టు ప్రాంతంలో అమర్చిన ఓ పైపు బాంబును తాజాగా భద్రతా సిబ్బంది కనుగొని నిర్వీర్యం చేశారు.

***మృతుల్లో ఆరుగురు భారతీయులు..***

పేలుళ్ల ధాటికి మరణించిన వారిలో ఆరుగురు భారతీయులు ఉన్నారు. విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్‌తో పాటు శ్రీలంకలోని భారత హై కమిషన్, కేరళ సీఎం పినరయి విజయన్ ఈ విషయం వెల్లడించారు.

## కోడ్ నెపంతో పాలన కుంటుపడొద్దు

చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రజా సమస్యలను కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషిచేయాలని సూచించారు. తాగునీరు వంటి సమస్యల పరిష్కారాన్ని సాధారణ పరిస్థితుల్లో మాదిరిగానే పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. రాష్ట్రమంతా ఒకే కుటుంబం అనే భావన ప్రజల్లో బలపడాలని.. శాంతిభద్రతలను ఎవరైనా రెచ్చగొడితే పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఎన్నికల విధులు లేని అధికారులు రాష్ట్రాభివృద్ధి దృష్టికోణంలో బాధ్యతలు నిర్వహించాలని సూచించారు. శ్రీలంకలో జరిగిన దాడులను మానవతావాదులంతా ఖండించాలని.. దాడుల్లో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి కుంటుపడకుండా పరిపాలన కొనసాగేలా ఈసీఐ ఆదేశాలు ఇవ్వాలని చంద్రబాబు కోరారు.

ఈ అంశాలతోపాటు ఎన్నికల అనంతర పరిణామాలపై కూడా చంద్రబాబు సమీక్షించినట్లు సమాచారం. ఎన్నికల సంఘం తీరు, ఈవీఎంలు, ప్రతిపక్షపార్టీ నేతల వ్యాఖ్యలు, ఓటింగ్ సరళి తదితర అంశాలపై మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఆయన చర్చించినట్లు తెలుస్తోంది.

## ఓట్ల లెక్కింపునకు సిద్ధంకండి

అన్నారు. కౌంటింగ్ సూపరవైజర్లు ఏమైనా అనుమానాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరి వద్ద ఓట్ల లెక్కింపుకు సంబందించి 17సి కాపీలను దగ్గర ఉంచుకొని స్వంత నిర్ణయాలు తీసుకొనకుండా దానిలో ఉన్న ప్రకారం చదువుకొని లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. వివిపాట్ స్లిప్స్ లెక్కింపుకు సంబందించి కూడా పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. అదే విధంగా పోస్టల్ బ్యాలెట్ ల లెక్కింపు కూడా పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో వారికి ముందుగా తెలిపి నిర్వహించాలన్నారు. ప్రతి నియోజక వర్గానికి సంబందించి డిస్ ప్లే చేస్తూ ఫ్లెక్సీ బేనరు ను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని కౌంటింగ్ కేంద్రాలలో సిసి కెమెరాలను ఏర్పాటు తో పాటు , వెబ్ కెమెరాలను అమర్చి వాటిని టీవీలకు కనెక్షన్ ఇచ్చి ప్రత్యక్ష ప్రసారాలను బైట ఉన్న ప్రతి ఒక్కరూ వీక్షించే విదంగా ఏర్పాటు చేయాలన్నారు. ఓట్ల లెక్కింపుకు సంబందించి నేటి నుంచే అధికారులు ప్రత్యేక కార్యచరణ ప్రణాళికను తయారు చేసుకొని సిద్దంగా ఉండాలన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీమతి జి.సృజన , పాడేరు సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్, డి ఆర్ ఓ ఆర్ గున్నయ్య, నియోజక వర్గ రిటర్నింగ్ అధికారులు , సహాయ రిటర్నింగ్ అధికారులు , కలెక్టర్ కార్యాలయ ఎలక్షన్ సూపరింటెండెంట్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం దేవస్థానానికి ఐఎస్‌వో గుర్తింపు

ప్రమాణాల సంస్థ ఐఎస్‌వో గుర్తింపు లభించింది. ఆంధ్రప్రదేశ్‌లో మరెక్కడా లేని విధంగా అన్నవరం ఆలయంలో గోధుమ నూక ప్రసాదానికి ఆహార భద్రత, నాణ్యతా ప్రమాణాల విభాగంలో ఐఎస్‌వో గుర్తింపు దక్కింది. ఆలయంలో అందుతున్న సేవలు, పనితీరు, స్వచ్ఛతా ప్రమాణాలకు ఐఎస్‌వో 9001:2015 గుర్తింపు వచ్చింది. హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ శివయ్య ధ్రువీకరణ పత్రాలను దేవస్థానం ఛైర్మన్ ఐ.వి.రోహిత్, ఈవో ఎం.వి.సురేష్‌బాబు, ధర్మకర్తల మండలి సభ్యులకు అందించారు. అన్నవరం ఆలయానికి ఈ గుర్తింపు రావడం పట్ల ఆలయ ధర్మకర్తల మండలి, అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భక్తులకు మెరుగైన సేవలు అందించినందుకు స్వామివారి ఆశీస్సులతో ఐఎస్‌వో గుర్తింపు వచ్చిందని పేర్కొంటున్నారు.

## బంగారం తరలింపులో మా బాధ్యత లేదు

మాట్లాడారు. తితిదే బంగారం వచ్చినందున మరింత స్పష్టత ఇస్తున్నట్లు చెప్పారు. గోల్డ్ డిపాజిట్ స్కీం 2000 ఏప్రిల్ 1న ప్రారంభమైంది. ఎస్‌బీఐలో 5,387 కిలోల బంగారం ఉంది. పీఎన్‌బీలో 1381 కిలోల బంగారం ఉంది. తితిదేకు సంబంధించి మొత్తం 9,259 కిలోల బంగారం ఉంది. 2016 ఏప్రిల్‌లో పీఎన్‌బీలో 1381 కిలోల బంగారం వేశాం. అది 2019 ఏప్రిల్ 18కి మెచ్యూరిటీ అయ్యింది. మెచ్యూరిటీ అంశంపై మార్చి 27నే పీఎన్‌బీకి లేఖ రాశాం. బంగారం తరలింపు అంశం పూర్తి బాధ్యత పీఎన్‌బీదే. పీఎన్‌బీ వచ్చి ట్రెజరీలో ఇస్తే అది తితిదే బంగారం అవుతుంది. ఈసీ సీజ్ చేసేటప్పుడు డాక్యుమెంట్లు ఉన్నాయని పీఎన్‌బీ మాతో చెప్పింది. ఈసీ అధికారులకు డాక్యుమెంట్లు చూపామని ఫోన్‌లో చెప్పారు. వాళ్లు ఈసీకి ఎలాంటి డాక్యుమెంట్లు చూపారో మాకు తెలియదు. మేం మార్చి 27న లేఖ రాసేటప్పుడు ఏప్రిల్ 18న రావాలని చెప్పాం. ఏప్రిల్ 18కి బదులు ఏప్రిల్ 20న బంగారం అందజేశారు. బంగారం ఎలా తరలిస్తారో.. ఏ వాహనంలో తీసుకొస్తారో మనకెలా తెలుస్తుంది. బంగారం మాకు వచ్చేంత వరకు మిగిలిన విషయాలు అవసరం లేదు. బంగారం విషయంలో తితిదే బోర్డు సమావేశం ఏర్పాటు చేస్తామంటే ఎలాంటి అభ్యంతరం లేదు అని సింఘాల్ వివరించారు.

## నా వ్యాఖ్యలను తప్పుపట్టొద్దు

ప్రచార జోరులో చేసిన వ్యాఖ్యల్ని ప్రత్యర్థి పార్టీలు సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని వివరించారు. తాను చేసిన వ్యాఖ్యల్ని కోర్టు ఎప్పుడూ పేర్కొనలేదని అఫిడవిట్‌లో అంగీకరించారు. కోర్టును రాజకీయాల్లోకి లాగే ఉద్దేశం తనకు లేదని తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టనుంది.

రఫేల్ వివాదంపై సుప్రీంకోర్టు చేయని వ్యాఖ్యలను రాహుల్ పేర్కొన్నారని, తన అభిప్రాయాలను న్యాయస్థానానికి ఆపాదిస్తున్నారని ఆరోపిస్తూ భాజపా ఎంపీ మీనాక్షీ లేఖీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. రాహుల్‌కు నోటీసులు జారీ చేసింది. రాహుల్ గాంధీ అన్నట్లుగా తాము ఎప్పుడూ వ్యాఖ్యానించలేదని, అలాంటి అభిప్రాయాలను కూడా వెల్లడించలేదని కోర్టు పేర్కొంది. దీనిపై ఏప్రిల్ 22లోగా రాహుల్ సమాధానం ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.

# కేంద్రీయ గిరిజన వర్సిటీ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

- మే 16వ తేదీలోగా దరఖాస్తు చేయాలి
- ఏయూ వీసీ నాగేశ్వర రావు



ఆంధ్రా యూనివర్శిటీ : కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో 2019-20 విద్యా సంవత్సరానికి ప్రవేశాల నోటిఫికేషన్‌ను విడుదల చేసినట్లు ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తెలిపారు. సోమవారం ఉదయం ఏయూ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లా రెల్లి గ్రామంలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం నెలకొల్పడం జరుగుతోంద న్నారు. తాత్కాలికంగా తరగతులను మరో భవనంలో ఏర్పాటు చేయడం జరుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన రెండు పీజీ కోర్సులు, రెండు సమీకృత కోర్సులను నిర్వహిస్తున్నామన్నారు.

దీనికి సంబంధించిన ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మే 16వ తేద వరకు దరఖాస్తులను స్వీకరిస్తారన్నారు. మే 20వ తేదీ నుంచి హాల్ టికెట్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. జూన్ 1,2వ తేదీలలో పరీక్షలు జరుగుతాయన్నారు. తరగతులు జూలై 3వ తేదీ నుంచి ప్రారంభిస్తామన్నారు. దరఖాస్తు విధానం, పూర్తి వివరాలకోసం ఏయూ వెబ్‌సైట్ www.andhrauniversity.edu.in ను సంప్రదించాలి.

**కోర్సుల వివరాలు....**

ప్రారంభ సంవత్సరంలో ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఎంఏ సోషల్ వర్క్ కోర్సులను పీజీ విభాగంలోను, సమీకృత కోర్సుల విభాగంలో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ), సమీకృత ఎంబిఏ కోర్సులను నిర్వహిస్తారు. మూడు సంవత్సరాల తరువాత విద్యార్థులకు బిఎస్సీ, బిబిఏ డిగ్రీలు, ఐదు సంవత్సరాల తరువాత ఎమ్మెస్సీ, ఎంబిఏ డిగ్రీలు అందిస్తారు.

వీటితో పాటు పీజీ డిప్లమో కోర్సుల విభాగంలో కంప్యూటర్ అప్లికేషన్స్, సైబర్ సెక్యూరిటీ, టూరిజం, హాస్పిటల్ మేనేజ్‌మెంట్, డిప్లమో ఇన్ హార్టికల్చర్ కోర్సులను నిర్వహిస్తారు.

పీజీ కోర్సులు, సమీకృత కోర్సులకు జాతీయ స్థాయిలో నిర్వహించే అర్హత పరీక్షద్వారా ప్రవేశాలు కల్పించడం జరుగుతుంది. పీజీ డిప్లమో కోర్సులకు విద్యార్థుల డిగ్రీ మార్కుల ఆధారంగా ప్రవేశాలకు కల్పించడం జరుగుతుంది. పీజీ కోర్సుల్లో 20, సమీకృత కోర్సుల్లో 30, పీజీ డిప్లమో, డిప్లమో కోర్సుల్లో 30 మంది చొప్పున విద్యార్థులకు ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు.

నెలరోజుల కాలవ్యవధికలిగిన నైపుణ్యాభివృద్ధి కోర్సులకు సైతం నిర్వహిస్తామన్నారు. స్తానికంగా అధిక ప్రాధాన్యత కలిగిన జ్యూట్ ఉత్పత్తుల తయారీ, మ్యాంగో జెల్లి తయారీ, ఇటుక, టైల్స్ తయారీపై శిక్షణ అందించడం జరుగుతుం దని అన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# దాహం తీర్చండి మహాప్రభో!

డాబాగార్డెన్స్: గత మూడు రోజుల నుంచి నగరంలో పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి తాండవం చేస్తోంది. సరిపడా నీళ్ల రాక నగర ప్రజలు దాహార్తితో అల్లాడిపోతున్నారు. ఎటు చూసినా ఖాళీ బిందెలతో బోరింగ్ ల వద్ద క్యూలైన్లు కనబడుతున్నాయి. ఎవరిని కదిపినా మంచినీటి సమస్యపై జీవీఎంసీ, ప్రభుత్వ అధికారుల తీరుపై అక్కసు వెళ్లగక్కుతున్నారు. కనీసం మంచినీటి సరఫరాను కూడా చెయ్యలేని అధికారుల నిర్లక్ష్య వైఖరి, అసమర్థతను ప్రజలు ఎండగడుతున్నారు. స్మార్ట్ సిటీగా రూపాంతరం చెంది ఎంతో అభివృద్ధి సాధిస్తోందని కబుర్లు చెబుతున్న అధికారులు నీటి సమస్యనే తీర్చలేకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు విలవిలలాడుతున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు త్వరితగతిన తమ దాహార్తిని తీర్చాలశీటూ నగర ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కనీసం వాటర్ ట్యాంకులు సప్లై చేసైనా నీటి సమస్యను తీర్చాలంటూ పలువురు ఆవేదన చెందుతున్నారు.

# ఇటలీలో స్కాలర్షిప్‌పై ఇంజనీరింగ్ కోర్సుల్లో ఉచిత విద్య

## సపీన్జా యూనివర్సిటీ రోమా (ఇటలీ) ప్రొఫెసర్ పాలో టీఓఫీల



డాబాగార్డెన్స్: ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉచితంగా ఎం ఎస్ ను అభ్యసించేందుకు స్కాలర్షిప్ తో కూడిన విద్యను అందిస్తున్నామని సపీన్జా యూనివర్సిటీ రోమా (ఇటలీ) ప్రొఫెసర్ పాలో టీఓఫీల తెలిపారు. ద్వారకానగర్లో గల విదేశ్ కన్సల్టెన్సీ లో యూరప్ దేశాల్లో ఉచిత ఉన్నత విద్య అవకాశాలు గురించి విద్యార్థులు వారి తలిదండ్రులతో ముఖా ముఖి అవగాహనా సదస్సు సోమవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ యూరప్ లో ఉన్నత విద్యను ప్రోత్సహించడానికి భారత దేశంనుంచి అనేకమందికి స్కాలర్షిప్ లతో అభ్యసించేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. తమ యూనివర్సిటీ అనేక కొత్త విభాగాల్లో కోర్సులు అందిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విదేశ్ కన్సల్టెన్సీ అధినేత జి. ఎస్ ఆర్ చౌదరి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా గత 10 సంవత్సరాల కాలంలో అనేక వందల మంది విద్యార్థులను ఇటలీ లో గల 48 యూనివెర్సిటీ ల ద్వారా ఉచిత విద్య నభ్యసించి మంచి ఉపాధి అవకాశాలు పొందారన్నారు. చాల మంది అమెరికన్ యూనివర్సిటీలకు పాకులాడుతారని, ఇటలీ వంటి యూరోపియన్ దేశాల్లో ప్రపంచ పేరొందిన యూనివర్సిటీలో నాణ్యమైన విద్యను అభ్యసించడానికి కేవలం రెండు మూడు లక్షలు ప్రారంభంలో ఖర్చు చేస్తే సరిపోతుందని అన్నారు. 94 శాతం తాము వీసా సక్సెస్ రేట్ కలిగివున్నామని, ఇప్పటివరకు 6 వేల మందికి పైగా తమ ద్వారా యూరప్ ప్రధానంగా ఇటలీలో ఉన్నత విద్యను అభ్యసించారని పేర్కొన్నారు. అక్కడి వాతావరణం కూడా భారతీయ విద్యార్థులకు ఎంతగానో సహకరిస్తుందని చెప్పారు. ఈ సెమినార్ కు వివిధ ప్రాంతాలనుంచి దాదాపు 60 మంది విద్యార్థులు హాజరయ్యారు.

# మే 2 నుంచి కథక్ నృత్యంపై వర్క్ షాప్

## అంతర్జాతీయ నృత్యకారిణి అనూరేఖ ఘోష్‌చే శిక్షణ



డాబా గార్డెన్స్: మే నెల రెండవ తేదీ నుంచి ఆరో తేదీ వరకు సీతమ్మ ధారలోని తమ సంస్థ ప్రాంగణంలో కథక్ నృత్య శిక్షణ కార్యశాల వర్క్ షాప్ నిర్వహించనున్నట్లు నటరాజ్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు, డాన్స్ ఇండియా ఆంగ్ల మాసపత్రిక ముఖ్య సంపాదకులు రంగ విక్రమ్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో యునెస్కో వారి అంతర్జాతీయ డాన్స్ కౌన్సిల్ సభ్యత్వం కలిగిన సంస్థ ప్రతిష్ట ప్రపంచ ప్రఖ్యాత కొరియోగ్రాఫర్, కళాత్మక నృత్య దర్శకురాలు, స్వయంగా ఈ తరగతులు నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. సమశీతోష్ణ మందిరంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్ని వయసుల వారికి నిర్వహించే ఈ శిక్షణ తరగతులు నేర్చుకోవడానికి ఆంగ్లం, హిందీ భాషలు అర్థం చేసుకోగల పరిజ్ఞానం మినహా ఎటువంటి ప్రాథమిక అవగాహన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఐదు రోజుల పాటు నిర్వహించే తరగతుల్లో కథక్ మూలాలు, ప్రాథమిక నైపుణ్యాలతో పాటు ఒక అంశాన్ని ప్రదర్శించే సాధన నైపుణ్యం కూడా ఈ కార్యశాలలో తర్ఫీదునిస్తారు అని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గలవారు 9848137445 నంబర్లు తమను సంప్రదించాలని పేర్లు నమోదు చేసుకుని నిర్ణీత రుసుము చెల్లించడం ద్వారా అరుదైన ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

# క్లోజ్డ్ కంపేక్షన్ గార్బేజ్ సిస్టం ద్వారా స్వచ్ఛత



విశాఖపట్నం: క్లోజ్డ్ కంపేక్షన్ గార్బేజి సిస్టం ద్వారా చెత్తను ఎప్పటికప్పుడు నిర్వహించడం, దుర్వాసన లేకుండా చర్యలు తీసుకోవడం అభినందనీయమని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఆర్.కరికాల వలవిన్ పేర్కోన్నారు. సోమవారం ఆయన టౌన్ కోత్తరోడ్ యం.యస్.ఎఫ్-3 లో ఏర్పాటు చేసిన క్లోజ్డ్ కంపేక్షన్ గార్బేజ్ సిస్టం ద్వారా చెత్త నిర్వహణను సందర్శించి పలు సూచనలు చేశారు.

మ్యూరల్ పెయింటింగ్‌తో గోడలు ఎంతో అందంగా తీర్చిదిద్దారని, దుర్వాసనకు ఆస్కారం లేకుండా నిర్వహించడం ద్వారా ఆదర్శంగా నిలుస్తోందని కమిషనర్ హరినారాయణన్‌ను అభినందించారు. అనంతరం వుడ్‌యార్డు వీధిలో డోర్-టు-డోర్ చెత్త సేకరణ, అమృత్ ద్వారా త్రాగునీటి సరఫరాలను గురించి అడిగి తెలుసుకొన్నారు. అనంతరం కాపులుప్పాడ డంపింగ్ యార్డులో చెత్తతో విద్యుత్ ఉత్పత్తి చేసే కర్మాగారం (ప్రాజెక్టు) ను సందర్శించి జిందాల్ గ్రూప్ ఆపరేషన్స్ హెడ్ వి.సతీష్‌ను వివరాలు అడిగి తెలుసుకొన్నారు.

పనులను వేగవంతం చేసి నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని సూచించారు.

అనంతరం ప్లాస్టిక్ ప్రొసెసింగ్ యూనిట్ తడిచెత్త - పొడిచెత్త యూనిట్లను పరిశీలించారు. తదుపరి గ్రీన్ ఇండియా సంస్ధ నిర్వహిస్తున్న బయోగ్యాస్ యూనిట్‌ను సందర్శించారు.

పర్యటనలో జివియంసి కమిషనర్ హరినారాయణన్, యస్.ఇ వెంకటేశ్వరరావు, సిసిపి విద్యుల్లత, యస్.ఇ శ్యాంసన్ రాజు, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, ఇ.ఇ రాయలబాబు, ఎసిపి సత్యనారాయణ, జోనల్ కమిషనర్ చిట్టిబాబు తదితరులు పాల్గోన్నారు.

### ఓ పెన్ స్కూల్(అపోస్పెల్స్) పరీక్షల నిర్వహణలో

# అవక తవకలు సహించను

## కలక్టర్ కె.భాస్కర్

విశాఖపట్నం : మే 1 వ తేది నుండి 8 వ తేదీ వరకు జరుగనున్న ఓ పెన్ స్కూలు పరీక్షలను (ఎపి ఓ పెన్ స్కూల్ సొసయిటీ) పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలక్టర్ కె.భాస్కర్ జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. సోమవారం ఉదయం కలక్టరు సదరు పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. ఈ పరీక్షల నిర్వహణలో ఎటువంటి అవకతవకలకు, మాల్ ప్రాక్టీస్లకు తావు లేకుండా సంబంధిత అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు గావించాలని, జెరాక్స్ సెంటర్స్ ను మూసివేయాలని, తహశీల్దార్లు ఖచ్చితముగా వారి పరిధిలోని పరీక్షా కేంద్రాలను పరిశీలించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్తు సరఫరా ఉండాలని, విధ్యార్థులు పరీక్షలు రాయడానికి అవసరమైన ఫర్నిచరు (బెంచీలు, కుర్చీలు ) ఎర్పాటు గావించాలని, అదేశించారు. జిల్లా వైద్యాధికారి పస్ట్ ఎయిడ్ కిట్స్ ఏర్పాటు గావించాలని, జివియంసి అధికారులు మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఎపిఎస్ ఆర్టీసి పరీక్ష కేంద్రాలకు ఆయా సమయాలలో బస్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో ఫైయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు గావించాలని సదరు స్క్వా డ్ లు అవకతవకలను గమనిస్తే వెంటనే కేసు నమోదుగావించిన తదుపరి రిపోర్ట్ గావించాలన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీమతి జి.సృజన, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్ గున్నయ్య , జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వరరెడ్డి పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 15వ వార్డును మరింత పరిశుభ్రంగా నిర్వహించండి

విశాఖపట్నం: జివియంసి 15వ వార్డును మరింత పరిశుభ్రంగా నిర్వహించాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కోన్నారు. క్షేత్రపర్యటన సందర్భంగా వార్డులో పర్యటించి పలుసూచనలు చేశారు. స్వచ్ఛ విశాఖ లక్ష్యంగా నగరాన్ని శుభ్రపరచాలని కోరారు. రోడ్ మార్జిన్స్ ను నిర్వహించాలని, రోడ్లపై గోతులు లేకుండా ప్యాచ్ వర్క్ చేయాలని తెలిపారు. స్వచ్ఛతతోనే ఆరోగ్య విశాఖ సాధ్యపడుతుందని అభిలషించారు.

మైక్రో పాకెట్లవారీగా పారిశుధ్యం నిర్వహించాలని కోరారు. పర్యటనలో రెండవ జోనల్ కమిషనర్ శ్రీనివాస్, ఇ.ఇ వెంకటి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ క్రిష్ణమూర్తి, ఏసిపి నాయుడు, ఏ.ఇ నాయుడు, డి.ఇ శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

# డయల్ యువర్ కమిషనర్‌కు 17 ఫిర్యాదులు

విశాఖపట్నం: జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 17 ఫిర్యాదులు అందాయి. ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి ఒకటి, రెండవ జోన్‌కు సంబంధించి ఒకటి, మూడవ జోన్‌కు సంబంధించి ఒకటి, నాలుగవ జోన్‌కు సంబంధించి మూడు, ఐదవ జోన్‌కు సంబంధించి రెండు, ఆరవ జోన్‌కు సంబంధించి 8, అనకాపల్లి జోన్‌కు సంబంధించి ఒకటి ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

# జివిఎంసి గ్రీవెన్సుకు 98 పిర్యాదులు

విశాఖపట్నం : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 98 ఫిర్యాదులు అందాయి. జివియంసి అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్సు) టి.సకలారెడ్డి ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 98 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 24 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్‌కు సంబంధించి 10, నాలుగవ జోన్‌కు సంబంధించి 7, ఐదవ జోన్‌కు సంబంధించి 49, ఆరవ జోన్‌కు సంబంధించి 6, అనకాపల్లి జోన్‌కు సంబంధించి ఒకటి, భీమిలి జోన్‌కు సంబంధించి ఒకటి ఫిర్యాదులందాయి.

వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 20, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 7, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 32, హార్టికల్చర్ విభాగానికి సంబంధించి ఒకటి, అదనపు కమిషనర్ (ఫైనాన్స్) విభాగానికి సంబంధించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 17, యుసిడి విభాగానికి సంబంధించి మూడు, ఇతరులకు సంబంధించి 17 పిర్యాదులు అందాయి.

## 24 నుంచి రెండు రోజుల టీచర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహణ

### బా బాపు సేవా సంఘం, గాయిత్రి డిగ్రీ కళాశాల సంయుక్త నిర్వహణ

ఆంధ్రా యూనివర్శిటీః బా బాపు సేవా సంఘం, గాయిత్రి డిగ్రీ కళాశాల సంయుక్తగా ఈ నెల 24 నుంచి రెండు రోజుల పాటు టీచర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు బా బాపు సేవా సంఘం అద్యక్షురాలు పి.అంతర్వేది, గాయిత్రి డిగ్రీ కళాశాల విద్యార్థి ఆంగ్ల అధ్యాపకురాలు, సదస్సు కన్వీనర్ సాయి బాలలు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. బోధన, అభ్యసన విధానం మరింత మెరుగు పరచే దిశగా ఈ శిక్షణ కార్యక్రమం నిలుస్తుందన్నారు. రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా క్లాస్‌రూమ్ మేనేజ్‌మెంట్, టీచింగ్ మెథడాలజీ, లాంగ్వేజ్ ఫర్ ఎఫెక్టివ్ టీచింగ్, మోడరన్ పెడగాగీస్ ఇన్ టీచింగ్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఎఫెక్టివ్ టీచింగ్ తదితర అంశాలను నిపుణుల ప్రసంగాలు ఉంటాయన్నారు.

విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలను పెంపొందించే దిశగా అధ్యాపకులకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడం కార్యక్రమం ఉద్దేశమన్నారు. తరగతి గది బోధనను సృజనాత్మక అభ్యసన వేదికగా తీర్చిదిద్దే విధానాలను శిక్షణలో అందించడం జరుగుతుందన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఏయూ విద్యా విభాగం పూర్వ విభాగాధిపతి ఆచార్య కె.పి సుబ్బారావు, డాక్టర్ వి.ఎస్ క్రిష్ణ కళాశాల ఆంగ్ల విభాగం ఆచార్యులు డాక్టర్ జి.రాజశేఖర్, జివిపి కళాశాల ఆంగ్ల విభాగం డీన్ డాక్టర్ ఎస్.అచ్యుతరామం, ఏయూ సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకుడు చల్లా క్రిష్ణవీర్ అభిషేక్ తదితరులు వివిధ అంశాలపై అధ్యాపకులకు తర్ఫీదును అందిస్తారు. సదస్సును ఏయూ ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య శివప్రసాద్ ప్రారంభిస్తారు.

# పెండింగ్‌లో ఉన్న అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

*- గ్రీవెన్స్ సమస్యలపై సమీక్ష జరగాలి - 19,531 పనులు పెండింగ్‌పై ఆగ్రహం*

*జిల్లా కలక్టర్ కె.భాస్కర్*



విశాఖపట్నం: వివిధ శాఖలకు ప్రజలనుండి అందిన అర్జీలను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.భాస్కర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలక్టరు వివిధ శాఖలలో పెండింగ్‌లో ఉన్న గ్రీవెన్స్ పిటిషన్లు, వాటి పరిష్కారమునకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల వద్ద పెండింగ్ లో ఉన్న ధరఖాస్తులను మోడల్ కోడ్ ముగిసిన వెంటనే పరిష్కరించాలన్నారు. అయితే త్రాగునీరు సరఫరా, ఉపాధిహామీ తదితర పనులను నిర్వహించుకోవచ్చన్నారు. మీ సేవ ద్వారా ప్రజలకు అందజస్తున్న సేవల ప్రగతిని సమీక్షిస్తూ 19,531 పనులు పెండింగ్‌లో ఉండుట పై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలు ఆయా సేవల కోసం డబ్బులు చెల్లించి ఎదురు చూస్తుంటారని ఆయా పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తుదారుడు చేసుకున్న వినతిని అమలు చేయలేని పక్షంలో సహేతుకమైన కారణాన్ని తెలియ జేస్తూ త్రిప్పిపంపాలన్నారు. అటువంటి వాటిని తాను స్వయముగా పరిశీలించడము జరుగుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న మీ సేవా దరఖాస్తుల క్లియరెన్స్ కు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జాయింట్ కలక్టర్ మరియు డిఆర్ ఒ లను ఆదేశించారు.

పలు శాఖల సమన్వయంతో నిర్వహించే పనులను సకాలంలో పూర్తి చేసేందుకు జిల్లా, రెవిన్యూ, మండల స్థాయిల్లో ఇంటర్ డిపార్టుమెంటల్ కమిటీలు ఉన్నాయన్నారు. ఈ కమిటీల సహకారంతో ఇంటర్ డిపార్టుమెంటల్ పనులను వేగవంతం చేయాలన్నారు. ఇందుకే ప్రత్యేకంగా రూపొందించిన ఆన్ లైన్ పోర్చలో సంబంధింత సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. ఇంటర్ డిపార్టుమెంటల్ పనుల ప్రగతిని సమీక్షించుకొనేందుకు ప్రతి సోమవారం ఆయా కమిటీల సమావేశాన్ని నిర్వహించుకోవాలని కలెక్టర్ సూచించారు.

**కోర్టు కేసులు :**

వివిధ కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న కోర్సు కేసులు, వాటి వివరాలను సత్వరమే తెలియ జేయాలన్నారు. దీనికోసం ఏర్పాటు గావించిన సాఫ్ట్‌వేర్‌లో వివరాలను పొందుపరచాలన్నారు. ప్రతి జిల్లా అధికారి వారి పరిధిలో ఉన్న కోర్టు కేసుల వివరాలతో రిజిష్టరు నిర్వహించాలన్నారు. ఈ విషయంలో ప్రతి అధికారి జాగ్రత్త వహించాలన్నారు.

## వరల్డ్ కప్ రాప్లింగ్ వీడియో విడుదల చేసిన సాహస వనిత స్వాతి

విశాఖపట్నం : ప్రపంచ రికార్డు కోసం రూపొందించిన వరల్డ్ కప్ వాటర్ రాప్లింగ్ వీడియోను నావికా సాగర్ పరిక్రమ విజయవంతంగా పూర్తి చేసి భారత నావికాదళ మహిళ బృంద సభ్యురాలు, తెలుగు తేజం, సాహస వనతి, లెఫ్టినెంట్ కమాండర్ పాతర్లపల్లి స్వాతి విడుదల చేశారు. అడ్వంచర్ క్లబ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఏసీఏపీ) ఈ ఏడాది జనవరి 11 నుంచి 14వ తేదీ వరకు అనంతగిరి సమీపంలో కటిక జలపాతంపై దేశంలోనే తొలిసారిగా ప్రపంచ కప్ వాటర్ రాప్లింగ్ పోటీలను నిర్వహించింది. ఏసీఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు కె.రంగారావు సారథ్యంలో జరిగిన ఈ పోటీలలో పది మంది విదేశీయులు సహా 120 మంది పాల్గొన్నారు. వివిధ కేటగిరీలలో పోటీలు నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టు నాగనబోయిన నాగేశ్వరరావు, ఆయన కుమార్తె న్యాయ విద్యార్థిని నాగనబోయిన హరిత ఈ పోటీలలో పాల్గొన్నారు. జనవరి 13వ తేదీన జరిగిన పోటీలో వీరిద్దరు ఏక కాలంలో 450 అడుగులకు పైగా ఉన్న ఎత్తైన జలపాతం నుంచి 12.05 నిమిషాలలో విజయవంతంగా దిగారు. కటిక జలపాతం పై ఇంత వరకు తండ్రి, కుమార్తె ఏక కాలంలో రాప్లింగ్ చేయలేదు. ఆ కేటగిరీలో వరల్డ్ రికార్డు కోసం రూపొందించిన రెండు నిమిషాల వీడియోను సాహసి, లెఫ్టినెంట్ కమాండర్ పాతర్లపల్లి స్వాతి విడుదల చేశారు. ఆదివారం రాత్రి స్వాతి స్వగృహంలో ఈ వీడియో విడుదల కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వాతి భర్త లెఫ్టినెంట్ కమాండర్ సంతోష్ జశ్వాల్, స్వాతి సోదరుడు పాతర్లపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా స్వాతి, సంతోష్ దంపతులను దుశ్శాలువతో నాగేశ్వరరావు సత్కరించారు.

# ప్రిన్స్ దాబా లో విజిలెన్స్ దాడులు..

- నిల్వ చేసిన ఆహారంతో నడుపుతున్న దాబా
- విజిలెన్స్ అధికారులు దాడితో వెలుగు చూసిన వైనం
- పట్టించుకోని ఫుడ్ సేఫ్టీ అధికారులు
- ఆహార విషయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోని దాబా యజమానులు
- 55 కేజీల నిల్వ ఉన్న ఆహారం గుర్తించిన అధికారులు
- ఏకకాలంలో మూడు చోట్ల విజిలెన్స్ అధికారులు దాడులు
- చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్
- కొనసాగుతున్న దాడులు




మధురవాడ : తమ స్వార్థం కోసం రెస్టారెంట్, దాబా, హోటల్స్ యాజమాన్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. నాణ్యత లేని కాలం చెల్లిన పదార్దాలతో నాసిరక వంటకాలతో అడ్డంగా ప్రజల నుండి దోచేస్తున్నారు నగరంలో జీవీఎంసీ హెల్త్ అండ్ ఫుడ్ సిఫ్ట్ అధికారులు తీసుకోవలసిన చర్యలు విజిలెన్స్ శాఖ నడుంబిగించింది. విశాఖలో ఒక్కసారిగా సోమవారం ఉదయం నుంచి అనేక ప్రాంతాల్లో విజిలెన్స్ అధికారులు మెరుపు దాడులు చేశారు.ఈ దాడుల్లో అనేక రెస్టారెంట్లు, హోటల్స్, దాబాలు బాగోతం బట్టబయలైంది. మధురవాడ జాతీయ రహదారికి అనుకుని ఉన్న ప్రిన్స్ దాబా పై విజిలెన్స్ ఎస్పీ శ్రావణి తన బృందంతో దాడులు నిర్వహించగా నాణ్యత డొల్ల కళ్ళకు కట్టినట్లు గా కనిపించింది. ఏకంగా 23 రకాల ఆహారపదార్దాలు సుమారు 55 కేజీల నిల్వ ఆహారం బయటపడింది వీటిలో చికెన్ జాయింట్స్, చికెన్ బిరియాని, పన్నీర్, బొయిల్డ్ రైస్,మటన్, తండూరి చికెన్, చికెన్ లెగ్ పీసెస్, అలాగే రుషికొండ వద్ద ఉన్న రాజు గారి ధాబాలో ఇదే విధంగా దొరకడంతో అధికారులు సైతం నివ్వెరపోయారు గతంలో అనేక మంది ఈ ప్రిన్స్ దాబా పై ఫిర్యాదు చేయగా ఎటువంటి అధికారి చర్యలు చేపట్టలేదు. అధిక రేట్లతో అమ్మకాలు చేస్తున్నట్లు, సరైన సేఫ్టీ, పరిశుభ్రత లేనట్లు అధికారులు గుర్తించారు అలాగే నాసిరకం నిత్యావసర వస్తువులు ఉన్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. ఫుడ్ సేఫ్ట్ అధికారులు, జీవీఎంసీ హెల్త్ అధికారులు లంచాలు దిగమింగడం తో ఈ ప్రిన్స్ దాబా జోలుకు వెళ్లిన దాఖలు లేవు దీంతో దాబా యాజమాన్యం ఆడిందే ఆట పాడిందే పాట లాగా దర్జాగా కల్తీ ఆహారం తో ప్రజల నుండి వందలాది రూపాయలు అడ్డంగా మింగేస్తున్నారు. విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టడంతో ప్రిన్స్ యజమానికి గట్టి షాక్ ఇచ్చినట్లు అయింది, సేకరించిన ఫుడ్ సాంపిల్స్ను ల్యాబ్ కి తరలించి ప్రిన్స్ దాబా పై అధికారులు కేసు నమోదుచేశారు, ఈ దాడుల్లో డీఈఈ పార్ధ సారథి, డి సి టి ఓ రేవతి, ఏఈఈ రామ్ ప్రసాద్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఎస్.జనార్దన్ , ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అప్పన్నకి భక్తులు సమర్పించిన కోడెదూడలు మృతి

*సరైన పర్యవేక్షణ కరువు*

*కమేళాలకు తరలిపోతున్నాయంటూ స్వచంద సంస్థపై ఆరోపణలు*



సింహాచలం : శ్రీ సింహాద్రి అప్పన్నకి భక్తులు కోడె దూడలను సమర్పించటం అనాధిగా వస్తున్న ఆచారం వీటిపై అధికారులు సరైన పర్యవేక్షణ కరవు అవ్వడంతో కోడెదూడలు మృతిచెందుతున్నాయి.

భక్తులు స్వామివారికి సమర్పిస్తున్న దూడలు ఈ ఎండలకు తట్టుకోలేక మృతిచెందుతున్నాయి ఇందుకు కారణం స్వామికి భారీ సంఖ్యలో భక్తులు దూడలు సమర్పిస్తుం డటం వొకేసారి భారీ ఎత్తున దూడలురావడంతో తొలిపావంచవద్ద అందుకుతగ్గ ఏర్పాట్లుచేయలేక దేవస్థానం అధికారులు చేతులెత్తేయడంతో మరియు మూడుజిల్లాలోని మారుమూల ప్రాంతాలకు వెళ్లి స్వామివారికి స్వదేశి గంగడోలు మోపురం ఉన్న ఆవులను దూడలను మాత్రమే సమర్పించాలని ప్రచారం చేపట్టిన భక్తులు మాత్రం ప్రచారాన్ని పెడచెవిన పెట్టి జెర్సీ ఆవులు సంకరజాతి దూడలను అంగవైకల్యం మరియు పాలుత్రాగే లేత దూడలను తల్లినుంచి వేరుచేసి సుదూరప్రాంతాలనుంచి ఆటోలలో తరలించి ఇక్కడికి వచ్చేసరికి అవి అనారోగ్యంపాలై ఎండవేడిని తాళలేక మృతిచెందు తున్నాయి.

ఇకనైన అధికారులు పటిష్టచర్యలు చెప్పట్టాలని జంతుప్రేమికులు కోరుతున్నారు.

**కామేళాలకు తరలిపోతున్నాయంటూ ఆరోపణలు :** ఇటు దేవస్థానం అధికారులు అటు వివిఎస్ పి యెల్ స్వచ్ఛంద సంస్థ పై అధికారులు సరైన నిఘా పర్యవేక్షణ లోపించడంతో శుక్ర శనివారాలలో భారీ ఎత్తున వాన్ మరియు గూడ్స్ ఆటోలలో బక్క చిక్కిన ఆవులను నిబంధనలకు మించి కుక్కి రైతులకు పంచుతున్నామంటూ ఆయాగ్రామాలకు చేర్చి మరుసటిరోజు అక్కడ నుంచి కామేళాలకు తరలిస్తున్నారని లక్షలు కూడపెడ్తున్నారని ఆ స్వచ్ఛంధ సంస్థ మహిళపై ఆరోపణలు జంతుప్రేమికులు మరియు భక్తులనుండి వినిపిస్తోందని ఇప్పటికైనా దేవస్థానం అధికారులు స్వచ్ఛంద సంస్థ అధికారులు రైతులకు తరలింపు తదుపరి జరగుతున్న పరిణామాలపై దృష్టిపెట్టాలని మూగజీవ ప్రేమికులు భక్తులు కోరుకుంటున్నారు .

## చేనేతరంగం పాలకుల నిర్లక్ష్యం వలన నానాటికి ఉనికి కోల్పోతుంది

- వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ ప్రదాన కార్యధర్మి విశ్వనాథ్



పిఠాపురం : దేశ వారసత్వ సంపదైన చేనేతరంగం పాలకుల నిర్లక్ష్యం వలన నానాటికి ఉనికి కోల్పోతుందని, చేనేత నైపుణ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసి, మానవాళికి నాగరికత నేర్పించిన నేతన్నలకు ఆదరణ లేక పేదరికంలో మగ్గడం బాదాకరమని ఆంధ్రప్రదేశ్ వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ ప్రదాన కార్యధర్మి,మండల ,పరిషత్ అభివృద్ధి అదికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. దుర్గాడ చేనేత సహకార భవనంలో శ్రీ భక్త మారండేయ యూత్ ఆద్వర్యంలో జరిగిన పద్మశాలీ కులస్తులు ఆత్మీయ సమ్మేళనంలో విశ్వనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతు పిఠాపురం కేంద్రంగా త్వరలో ఆంధ్రప్రదేశ్ వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ ఆద్వర్యంలో వేలాది మంది చేనేత కార్మికులతో రాష్ట్రస్థాయి సదస్సు ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని,సామాజిక ఐక్యతతో జాతి అభివృద్ధి జరుగుతుందని,రాష్ట్ర జనాభాలో 15% చేనేత కులస్తుల వాటా ఉన్నా చేనేత కులాల మద్య సామాజిక ఐక్యత లేదని అన్నారు. సామాజిక ఐక్యతతోనే చేనేత జాతి అభివృద్ధి చెందుతుందని,'ఖాదీ ఉద్యమ స్పూర్తి' ని గుర్తు చేసారు. చేనేత రంగంపై ప్రభుత్వం జియస్టీ విదించడం వలన నైపుణ్యం ఉన్న నేత కార్మికులు వృత్తి వదిలి అసంఘటిత రంగం వైపు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అలాగే బడ్జట్ కేటాయింపులలో చేనేత రంగానికి అన్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం సమగ్ర జాతీయ చేనేత విదానం అమలు చేసి చేనేత రంగం అభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే జౌళశాఖ నుంచి చేనేతను వేరు చేసి ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి నేత కార్మికులకు సంభందించిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ఒకే గొడుగు క్రిందకు తీసుకురావాలని సూచించారు. విద్య ద్వారా పేదరికాన్ని జయించవచ్చని,పద్మశాలీ యూత్ అందరు చదువు మీద దృష్టి సారించాలని సూచించారు. పద్మశాలీలకు అన్ని విదాల సహకరిస్తానని విశ్వనాథ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర ఉపాద్యక్షులు శీరం లక్ష్మణ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు కొమ్మాకుల సత్యనారాయణ, గొల్లప్రోలు పట్టణ పద్మశాలీ సంఘం అద్యక్షులు రాపర్తి జైవీర్, డా. సత్యనారాయణ, యువజన సంఘం నాయకులు సతీష్, నానాజి,శివ తదితరులు పాల్గొన్నారు.

### త్వరలో మాధవ స్వామి వార్ల ధ్వజస్తంభం పున ప్రతిష్టాపన

పిఠాపురం : పిఠాపురం పట్టణంలో అతి ప్రాచీన దేవాలయంగా పరిగణింపబడుతున్న శ్రీ కుంతీమాధవ స్వామి వార్ల దేవస్థానం సంబంధిత ధ్వజస్తంభం త్వరలోనే పున ప్రతిష్టాపన జరుగుతుందని ఆలయ నిర్వహణ అధికారి సిహెచ్ వెంకటరమణ మూర్తి తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ శ్రీ కుంతీమాధవ స్వామి వార్ల దేవస్థానం నకు పూర్వం నుండి కూడా స్థనిక కర్రతో ధ్వజస్తంభం ప్రతిష్టాపన చేయడం జరుగుతుందని, ఆ క్రమేపి మళ్లీ స్థనిక కర్రతో ధ్వజస్తంభం పున ప్రతిష్టాపన చేయుటకై ప్రయత్నించడంలో అటవీ శాఖ నుండి అనుమతులు ఆలస్యం అవడం పై టేకు కర్ర శాస్త్రం ప్రకారంగా వేదపండితుల సలహాతో ధ్వజస్తంభం త్వరలోనే అనగా వైశాఖ,జ్యేష్ఠ మాసాల్లో పున ప్రతిష్టాపన కుంతీ మాధవ స్వామి భక్తబృందం సహకారంతో జరుగుతుందని అన్నారు.

## *శిలాఫలకం ధ్వంసంలో 15 మంది పై కేసు నమోదు*



యు కొత్తపల్లి : కొత్తపల్లి మండలం ఉప్పాడ గ్రామ పంచాయతీ శివారు మాయా పట్నంలో కొందరు యువకులు శిలాఫలకం ధ్వంసం చేయడంతో పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కొత్తపల్లి ఎస్సై కృష్ణమాచారి కేసు నమోదు చేశారు . విషయం తెలుసుకున్న పిఠాపురం వైసిపి పార్టీ సభ్యులు పెండెం దొరబాబు , ఆ పార్టీకి చెందిన నాయకులను వెంటబెట్టుకుని పోలీస్ స్టేషన్కు తరలి వచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సై పక్షపాత ధోరణితో మా పార్టీకి చెందిన కార్యకర్తలను అన్యాయంగా అరెస్టు చేస్తున్నారంటూ ఎస్ఐ పై వాదనకు దిగారు . ఎస్సై మాట్లాడుతూ మాకు ఎవరు పై పక్షపాత ధోరణి ఉండదని అందరిని సమానంగా చూస్తామని ముఖ్యంగా శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించిన ఉపేక్షించబోమని తెలిపారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని చట్టానికి ఈ పార్టీ ఆ పార్టీ అని బేదం ఉండదని అందరూ సమానమేనని ఆయన పేర్కొన్నారు . ఈ ఆందోళనలో పాల్గొన్న రాష్ట్ర వైసిపి నాయకులు మాదిరెడ్డి దొరబాబు , మండల నాయకులు ఆ నాల సుదర్శన్ , మారిశెట్టి బుజ్జి, తొమ్మండ్ర సురేషు , బడే హలోలియా , బంధన సురేష్ , తదితరులు పాల్గొన్నారు .

## *పంచాయితీ కార్యదర్శి పరీక్షలకు దూరమైన అభ్యర్ధులకు న్యాయం చేయాలి*

- సిపిఎం

విశాఖపట్నం: పంచాయితీ కార్యదర్శి పోస్టుల భర్తీకై ఏపీపీఎస్సీ ఈనెల 21న నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షకు హాజరైనఅభ్యర్ధులకు సరైన అడ్రస్ను తెలపకపోవడంతో సుమారు 375 మందికి పైగా అభ్యర్ధులు పరీక్షను వ్రాయలేకపోయారు. విశాఖ జిల్లా ఎస్.రాయవరం మండలం అడ్డరోడ్డు వద్ద గల తిమ్మాపురం ఆదర్శ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఇచ్చిన అభ్యర్ధులకు ఆదర్శ కళాశాల, తిమ్మాపురం అని ఇవ్వడంతో జిల్లాలో ఉన్న మరో తిమ్మాపురం (భీమిలి వద్ద) కు వెళ్ళిన అభ్యర్ధులకు అక్కడ ఆ కాలేజీ లేకపోవడంతో పరీక్షను వ్రాయలేకపోయారు. ఈ విషయమై ఏపీపీఎస్సీ, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అభ్యర్ధులకు మరొక పరీక్షను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

ఎన్నో ఆశలు పెట్టుకొని ఆహర్నిశలు కష్టపడి ప్రిపేరైన నిరుద్యోగుల ఆశలన్ని అడి ఆశలయ్యాయి. వయస్సు పెరుగుతోందని భయాందోళనతో కృంగిపోతున్నారు. ఇలాంటి తప్పుడు సమాచారం వల్ల నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోడవం సరైందికాదు. జరిగిన పరపాటును జిల్లా అధికారులకు అభ్యర్ధులు ముందుగా తెలియజేసినా భీమిలి ప్రాంత తిమ్మాపురానికి, ఎస్.రాయవరం తిమ్మాపురానికి సుమారు 150 కి.మీ. దూరం ఉండడంతో ఎవరూ హాజరుకాలేకపోయారు. అంతేకాకుండా సుమారు 200 మంది వెంటనే జిల్లా కలెక్టర్కు తమ గోడును కూడా చెప్పుకున్నా ప్రయోజనం లేకపోయింది. అడ్రస్ను సరిగా తెలపకపోవడంతో వచ్చిన పొరపాటును గుర్తించి ప్రభుత్వం వెంటనే వీరికి మరోసారి పరీక్ష వ్రాసే అవకాశం కల్పించి న్యాయం చేయాలని కోరుతున్నాం.



***భగీరథ జయంతిని పురస్కరించుకుని భగీరథ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తున్న జిల్లా కలెక్టరు కె.భాస్కర్ పలువురు జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.***

# మన్యంలో గిరిజనుల అభివృద్ధి అగమ్యగోచరం...



రంప చోడవరం : తూర్పు మన్యంలోని గిరిజనుల అభివృద్ధి అగమ్యగోచరంగా తయారయ్యింది.. ఈ మన్యంలో వున్న లోతట్టు గిరిజన గ్రామాలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఏదైనా సంఘటన జరిగితేనే గాని ఈ గ్రామాల వైపు రాజకీయ నాయకులు గాని , అధికారులు గాని చూసే దాఖలు కనిపించకపోవడం గమనార్హం.సంఘటనకు సంబంధించిన చర్యలు చేపట్టి చేతులు దులుపుకొని వదిలేస్తున్నారేగని ఆ గ్రామాల పరిస్థితులను గాల్లోకి వదిలేయడం పలు విమర్శలకు తావిస్తోంది.ఈ నేపథ్యంలో గిరిజనులను అన్ని విధాలుగా ఆదుకుంటామని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎన్నికల ముందు అభ్యర్థులు హామీలు ఇస్తూ తీరా గెలిచాక హామీలు హామీలుగానే ఉంటున్నాయే గాని అవి ఏ మాత్రం కార్యరూపం దాల్చకపోవడం మనం చూస్తున్నాం.ఈ క్రమంలో ఎన్నికల బరిలో అభ్యర్థులు గడప గడప కు తిరుగుతూ వస్తూ ఇది చేస్తాం అది చేస్తాం అంటూ మాటలు చెప్తూ వస్తున్నారు.. తీరా గెలిచాక ఆ మాటలు గాలి వార్తలుగా మిగులుతున్నాయి.ఈ నేపథ్యంలో తూర్పు మన్యం రంపచోడవరం నియోజక వర్గంలో గిరిజన తాండలలో అభివృద్ధి ఎలా వుందో ఒకసారి చూసొద్దాం..అవి మారుమూల గిరిజన పల్లెలు అభివృద్ధి కి ఆమడ దూరంలో వుంటూ అడవి తల్లులు ను నమ్ముకొని జీవనం సాగిస్తున్నాయి...అడవి అందాలను పెనవేసుకొని చెలిమి చేసుకున్నట్టుగా కనిపించే పల్లెలు..అడవి తల్లి ఒడిలో సెదతీరుతున్నట్లుగా వుంటూ ఎన్ని బాధలు వచ్చిన అడవి లోనే జీవిస్తూ అడవి దేవతలకు మ్రొక్కుతూ వస్తున్న గిరిజన పల్లె జనం..కొండపోడు చేసుకుంటూ చిరు ధాన్యాలు పలు రకాల పంటలను పండిస్తూ వాటి ద్వారా తమ బతుకు జీవనం సాగిస్తు వస్తున్నారు. కానీ సంబంధిత అధికారులు మాత్రం ఈ కొండ పోడు భూములను సైతం వదలటం లేదు అటవీ హక్కుల చట్టాన్ని తూట్లు పొడుస్తూ గిరిజన భూములను సైతం తన వశం లోకి తీసుకొని అక్కడ నుంచి గిరిజనులను ఖాళీ చేయిస్తున్నారు.వీళ్లకు ఎదురు తిరిగితే భయభ్రాంతులకు గురిచేస్తూ అనేక వేధింపులకు కారణం అవుతున్నారని పలువురు గిరిజనులు పేర్కొంటున్నారు. ఈ కొండ పోడే వాళ్లకు జీవనాధారం, మాకు జీవనాధారం లేకుండా చేస్తూ అధికారులు వేధింపులు ఎక్కువ అవుతున్నాయని చెప్తున్నారు. ఇదిలా ఉండగా గిరిజన గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు అందని ద్రాక్షాలగా తయారయ్యాయి.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు వీళ్లకు పూర్తి స్థాయిలో అందకపోవడం, కనీసం వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లు వున్న వీళ్లకు అందని పరిస్థితి. ఆ దిశగా అధికారులు పనిచేయకపోవడం పలు విమర్శలకు తావిస్తోందని గిరిజనులు వాపోతున్నారు.

చుట్టపు చూపులగా ఈ గ్రామాలకు అధికారులు వస్తూ పోతుంటారు.. ఏవైనా ఈ గ్రామాల్లో పర్యాటక ప్రదేశాలు వుంటే పర్యటకంగా ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయటంలో ముందంజ వేస్తున్నారేగాని మా గిరిజన గ్రామాలను పట్టించుకునే పాపాన పోలేదు.ఇప్పటికింకా మన్యంలో గిరిజనులకు డోలీ మోతే శరణ్యమవుతోంది. ఆస్పత్రులు అందుబాటులో లేకపోవడం, సరైన రోడ్లు లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో వైద్యమందక రోగులు మృత్యువాతపడుతున్నారు. ప్రసవం కోసం ఆస్పత్రికి వెళ్లేందుకు గర్భిణులు నరకయాతన అనుభవిస్తున్నారని, ఈ కారణంతో మా గిరిజన బతుకులు ఈ అడవుల్లో బక్కచిక్కి పోతున్నాయని గిరిజనులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వాలు మారుతున్న మా తలరాతలు మారటం లేదని,నాయకులు కేవలం ఓట్లు కోసం ఈ గ్రామాలకు వస్తుంటారే తప్ప మా గ్రామాల పరిస్థితులను పట్టించుకోక పోవడం వాళ్ళ ఉనికికి నిదర్శనం..దిక్కు తోచని పరిస్థితుల్లో ఏం చేయలేని స్థితిలో పల్లె గ్రామాల గిరిజనుల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అనే చందంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.కేవలం ఓట్ల కోసం రాజకీయులు చేస్తూ గిరిజనులు అభివృద్ధిని గాలికి వదిలేశారు.ఈ తూర్పు మన్యంలో ఎంత మంది ఎమ్మెల్యేలు మారుతున్న గిరిజనుల బతుకులు మాత్రం మారటం లేదు.ఎక్కడ ఉంది లోపం ఏమైపోతుంది గిరిజనం..? మా బతుకులు మారేదెప్పుడు మా జీవితాలకు వెలుగులు నిచ్చేదెవరు? ఇంతేనా మా జీవితాలు ఇక మారవ ఓ నాయకులరా! ఓ ప్రభుత్వ పాలకులరా!మా పై కాస్తంత కనికరం చూపించండి అంటూ గిరిజనులు ఆక్రందనతో తమ ఆవేదనను వెళ్లబుచ్చుతున్నారు.



# మన జీవజాతులను రక్షించండి



## గ్రీన్ క్లైమేట్ టీమ్ ప్రతినిధి జె వి రత్నం



విశాఖపట్నంః "మన జీవజాతులను రక్షించండి" ( ప్రొటెక్ట్ అవర్ స్పీసెస్) అనే నినాదంతో ప్రపంచ వ్యాప్తంగా 192 దేశాలలో నిర్వహిస్తున్న దరిత్రీ పరిరక్షణ రోజు (ఎర్త్‌డే)ని విశాఖపట్నంలో డాక్టర్ సూరపునేని విజయకుమార్ నేతృత్వంలోని పర్యావరణ మార్గదర్శి వైశాఖి, గ్రీన్ ఎన్విరాన్‌మెంట్ సర్వీస్ సొసైటి, గ్రీన్ క్లైమేట్ టీమ్‌లు సంస్థలు సంయుక్తంగా శివాజీ పాలెంలోని జివిఎమ్‌సి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించడం జరిగిందని గ్రీన్ క్లైమేట్ టీమ్ ప్రతినిధి జె వి రత్నం పేర్కొన్నారు. భూగోళం మీద వాతావరణం వేడెక్కిపోయిందన్నది ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమేని ఇటువంటి పరిస్థితుల్లో జీవావరణాన్ని కాపాడుకుని భవిష్యత్తు తరాలు హాయిగా జీవించేందుకు అనువుగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలనే ఆలోచనతో తాము కృషి చేస్తున్నామన్నారు. మొదటి ప్రపంచ దరిత్రీ పరిరక్షణ రోజుని 22 ఏప్రిల్ 1970లో నిర్వహించారన్నారు. తర్వాత కాలంలో ఏటా ఎర్త్‌డేని నిర్వహిస్తున్నా వాతావరణం వేడెక్కుతూనే ఉంది, రసాయనాలూ, భారలోహాల కాలుష్యం, ప్లాస్టిక్ ముప్పు పెరుగుతూనే ఉన్నాయన్నారు. ప్రస్తుతం వాతావరణం వేడెక్కడం వల్ల మానవ మనుగడే కాదు సమస్త జీవావరణం చాలా ప్రమాదకరమైన స్థితిలో ఉన్నాయన్నారు. భూమి మీద ఏ జీవి అంతరించినా దాని ప్రభావం మానవాళి మీదే ఉంటుందని ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ ఆలోచించాలనీ, ప్రకృతి వనరులను కాపాడుకోవాలనీ కోరారు. ప్రధానంగా విద్యార్థులు పర్యావరణం, జీవావరణం, జలవనరులూ, అడవుల పరిరక్షణకూ, మొక్కలు నాటడానికీ ముందుకురావాలన్నారు.

జివిఎమ్‌సి ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయని బి.దుర్గాభవాని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వాతావరణ పరిస్థితులను దృష్టిలోనికి తీసుకుని స్థానికంగా మనం స్పందించాలనీ, మిగిలిన వారిని చైతన్యవంతుల్ని చేసి విస్తారంగా మొక్కలు నాటాలి. అడవులనూ, జలవనరులనూ కాపాడుకోవాలని కోరారు. జలవనరుల్లోనికి ఏ మలినం వెళ్ళినా అది తిరిగి మన ఆహార చక్రంలోనికి వచ్చి మనకు హాని కలిగిస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి. మనమంతా నివశిస్తున్న ఈ భూమిని సమస్త జీవరాశీ జీవించేందుకు అనువుగా వుంచుదామని తీర్మానం చేసుకుని దానిని అమలు చేసేందుకు నిరంతరంగా కృషి చేయవలసిన బాధ్యత సమస్త ప్రజానీకం మీదా ఉందన్నారు. నీటినీ, భూమినీ, సముద్రాలనీ, అడవులనీ పరిరక్షించుకుందాం. ప్రకృతి వనరులను కాపాడుకుని మనమూ, మన వారసులు జీవించడానికి అనువుగా భూగోళాన్ని తీర్చిదిద్దుకోవాలి. ప్రపంచ వ్యాప్తంగా నెలకొని ఉన్న పరిస్థితులను పరిగణనలోనికి తీసుకుని ప్రతి ఒక్కరూ ప్రకృతి వనరులను కాపాడుకోవడానికి నిరంతరంగా కృషి చేయాలి. విశాఖపట్నంలో లక్ష కుటుంభాల్లో పర్యావరణం పట్ల చైతన్యం కలిగించేందుకు తమ సంస్థ కృషి చేస్తోందన్నారు.

పర్యావరణ మార్గదర్శి వైశాఖి కార్యదర్శి జె.రాజేశ్వరి మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలు ఒక వైపు ప్రపంచ వ్యాప్తంగా జీవావరణానికి పెనుముప్పుగా మారాయి. దానిని పక్కన పెట్టి ప్రత్యామ్నాయాలను అమలు చేసుకోవాలన్నారు. రసాయనాల కాలుష్యాన్ని పక్కన పెట్టి పర్యావరణ హిత జీవన విధానాన్ని అమలు చేసుకోవాలి. రసాయన ఎరువులూ, క్రిమి సంహారకాలూ, కలుపుతీత మందులూ వినియోగించడం ఆపి "ప్రకృతి ఆధారిత వ్యవసాయ విధానాన్ని" అమలు చేయాలి. మనం నివశిస్తున్న భూమీ, మన గాలీ, మన నీరూ ఆరోగ్యవంతంగా ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. మనం పీల్చే గాలిలో రెండు శ్వాసల్లో ప్రాణవాయువు లేకుంటే మనం మృత్యువాత పడతాం. మనం రోజుకు 550 లీటర్ల ప్రాణవాయువుని పీల్చుతున్నాం. అంటే సంవత్సరానికి 2 లక్షల 750 లీటర్లు. ఆ లెక్కన మనిషి జీవించే వంద సంవత్సరాలకూ పరిసీలిస్తే 2 కోట్ల 75 వేల లీటర్లన్నమాట. రూపాయలలో దాని విలువ ఎంతో ఆలోచించి ప్రాణవాయువుని అందజేసే చెట్లనూ, అడవులనూ కాపాడుకోవాలి. సమాజిక వనాలను పెంచాలి. పక్షులు గూళ్ళు పెట్టుకునే చెట్లకు ప్రాధాన్యత ఇవ్వాలి. వాతావరణం వేడెక్కిపోయి పెను తుఫానులు వస్తున్న తరుణంలో తీర ప్రాంత రక్షణ వనాలు పెంచడానికీ, ఉన్న వాటిని రక్షించడానికీ పెద్ద ఎత్తున కృషి చేయాలన్నారు.



గ్రీన్ ఎన్విరాన్‌మెంట్ సర్వీస్ సొసైటి అధ్యక్షురాలు పివి శిరీష మాట్లాడుతూ సిమెంట్ అడవులు ( కాంక్రీట్ జంగిల్స్) గా మారుతున్న నగరాల్లో పగలూ, రాత్రి సమయాల్లో వాతావరణం ఒకే లా ఉంటుందన్నారు. దీనిని దృష్టిలోనికి తీసుకుని అధికంగా చెట్లను నాటుకోవాలి. ప్రధానంగా 35 శాతం అధికంగా ప్రాణవాయువునిచ్చే వెదురు వనాలను పెంచుకోవాలని కోరారు. కొండవాలు ప్రాంతాలల్లో కాంటూరు కందకాలను తవ్వి, వాటి దిగువున వెదురు వనాలు పెంచడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయి. ప్రాణవాయువు శాతం పెరుగుతుంది. సీడ్ బాల్స్ అధికంగా వేయడం ద్వారా అడవుల శాతం పెంచుకోవాలన్నారు. మన చుట్టూతా ఉన్న కొండలను పరిరక్షించు కోవాలి. కొండల మీద ఎక్కువ కాలం జీవించే చెట్ల సంఖ్య పెంచుకోవాలన్నారు. ప్రధానంగా నదీ పరీవాహక ప్రాంతాల్లో పక్షులు గూళ్ళు పెట్టే చెట్ల సంఖ్యను పెంచుకోవాలి. కాని వాటిని నాశనం చేసుకోరాదు. ఈ అంశాలను పరిగణనలోనికి తీసుకుని ఆచరిస్తే అన్ని రకాల జీవులూ జీవించడానికి మన ప్రాంతం అనువుగా ఉంటుందన్నారు.

ఎర్త్‌డే సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు పలు మొక్కలు నాటారు. పక్షులకు నీరు అందుబాటులో ఉంచేందుకు మట్టి పాత్రలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు యు.ఉమా గాంధీ, పిఎమ్‌వి వాలంటీర్లు జి.సుష్మ, కె.మల్లిక, జె.రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

## అఖిల్‌కు జోడీగా?



నిత్యం పెదాలపై తారాడే చిరునవ్వు, చూడగానే ఆకట్టుకునే రూపలావణ్యంతో కుర్రకారు హ ృదయాల్ని ఫిదా చేస్తున్నది కన్నడ సోయగం రష్మిక మందన్న. ఇప్పుడీ వయ్యారికి తెలుగునాట ఉన్న ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. ఛలో గీత గోవిందం చిత్రాలతో అగ్ర కథానాయికల సరసన చోటు సంపాదించుకుంది. ప్రస్తుతం ఈ సుందరి విజయ్‌దేవరకొండ సరసన డియర్ కామ్రేడ్ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. మరికొన్ని భారీ చిత్రాల ఆఫర్లు వరిస్తున్నాయి. ఇదిలావుండగా ఈ సొగసరి అఖిల్ సరసన నటించబోతున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే...బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో అఖిల్ కథానాయకుడిగా ఓ చిత్రాన్ని రూపొందించబోతున్నారు. గీతా ఆర్ట్స్ సంస్థ నిర్మించనుంది. ఈ సినిమా కోసం కథానాయిక అన్వేషణ జరుగుతున్నది. పలువురు బాలీవుడ్ నాయికల పేర్లను కూడా పరిశీలిస్తున్నట్లు తెలిసింది.

అయితే ఈ సినిమాలో రష్మిక మందన్నను కథానాయికగా తీసుకోవాలని చిత్రబ ృందం భావిస్తున్నదట. ఇందుకు రష్మిక కూడా సమ్మతిని తెలియజేసిందని సమాచారం. కెరీర్‌లో మంచి కమర్షియల్ హిట్ కోసం ఎదురుచూస్తున్న అఖిల్..బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో నటించబోయే సినిమా కోసం ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్నారని తెలిసింది.

## అంధాదున్ రీమేక్‌లో..





ఆయుష్మాన్ ఖురానా కథానాయకుడిగా శ్రీరామ్ రాఘవన్ దర్శకత్వంలో రూపొందిన బాలీవుడ్ చిత్రం అంధాదున్ చక్కటి విజయాన్ని సొంతం చేసుకుంది. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా అందరిని ఆకట్టుకుంది. చైనాలో 200కోట్లు వసూలు చేసి రికార్డు స ృష్టించింది. తాజాగా ఈ చిత్రాన్ని తమిళంలో రీమేక్ చేయబోతున్నారు. ఇందులో సిద్ధార్థ్ హీరోగా నటించబోతున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. ఇక కథానాయికగా త్రిషను తీసుకునే అవకాశం ఉందని సమాచారం.

గతంలో సిద్ధార్థ్, త్రిష కలిసి తెలుగులో నువ్వొస్తానంటే నేనొద్దంటానా, తమిళంలో ఆరణ్మణై-2 ఆయుధ ఎళుత్తు (తెలుగులో యువ) చిత్రాల్లో నటించారు.

వీరిద్దరికి హిట్ పెయిర్‌గా గుర్తింపు ఉంది. ఈ జంట నాలుగోసారి జోడీకట్టబోవడం తమిళ చిత్రసీమలో ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే ఈ చిత్రానికి దర్శకుడెవరనేది ఇంకా నిర్ణయం కాలేదని తెలిసింది. 96 విజయం తర్వాత త్రిష తమిళంలో వరుస సినిమాలతో బిజీగా మారింది.

## మ్యాన్ ఆఫ్ యాక్షన్



తెలుగులో సంచలనం స ృష్టించి అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్న అర్జున్‌రెడ్డి చిత్రం హిందీలో కబీర్‌సింగ్ పేరుతో రీమేక్ అవుతున్న విషయం తెలిసిందే. తెలుగు మాత ృకకు దర్శకత్వం వహించిన సందీప్‌రెడ్డి వంగా హిందీ వెర్షన్‌ను డైరెక్ట్ చేస్తున్నారు. షాహిద్‌కపూర్, కియారా అద్వాణీ జంటగా నటిస్తున్నారు. ఈ సినిమాలో తన న్యూలుక్ పోస్టర్‌ను షాహిద్‌కపూర్ ఆదివారం ఇన్‌స్టాగ్రామ్ ద్వారా విడుదల చేశారు. గడ్డంతో కూడిన రగ్గ్‌డ్ లుక్ షాహిద్ అభిమానుల్ని విశేషంగా ఆకట్టుకుంటున్నది. కబీర్‌సింగ్ మరో రెండు నెలల్లో మీ ముందుకు వస్తున్నాడు. జూన్ 21కోసం వేచిచూడండి అంటూ షాహిద్‌కపూర్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. మ్యాన్ ఆఫ్ యాక్షన్ అంటూ చిత్ర కథానాయిక కియారా అద్వాణీ ఫొటోపై వ్యాఖ్యానించింది. కొద్ది వారాల క్రితం విడుదల చేసిన ఈ చిత్ర టీజర్ కూడా సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

## వేశ్య పాత్రలో శ్రద్ధాదాస్!



శ్రద్ధాదాస్ వేశ్య పాత్రలో నటించిన లఘు చిత్రం ప్యూర్ సోల్. చిలుకూరి ఆకాష్‌రెడ్డి దర్శకత్వంలో నోబుల్‌రెడ్డి కోట్ల ఈ చిత్రాన్ని నిర్మించారు. ఓ సామాజిక సందేశాన్ని జోడించి తెరకెక్కించిన ఈ లఘు చిత్రాన్ని శనివారం రాత్రి హైదరాబాద్‌లో ప్రత్యేకంగా ప్రదర్శించారు. దర్శకుడు మాట్లాడుతూ ఓ వేశ్య, ఓ చిత్రకారుడు పాత్రల్ని తీసుకుని ఆద్యంతం ఆసక్తికరంగా ఈ లఘు చిత్రాన్ని ఇప్పటి వరకు వచ్చిన వాటికి పూర్తి భిన్నంగా మంచి క్వాలిటీతో రూపొందించాం. ప్రేమలో విఫలమైన వర్ణ అనే చిత్రకారుడు ప్యారిస్ ఎగ్జిబిషన్‌లో 100వ పెయింటింగ్ కోసం శ్వేత అనే ఓ వేశ్యని ఎంచుకుంటాడు. ఆ తరువాత ఏం జరిగింది?. వర్ణ తన వందవ పెయింటింగ్‌ని పూర్తి చేశాడా? లేదా అన్నదే ఇందులో ఆసక్తికరం అన్నారు.

## ముంబయిలో సాహో



ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం సాహో. సుజిత్ దర్శకుడు. యు.వి.క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కిస్తున్నారు. శ్రద్ధాకపూర్ కథానాయిక. ఆగస్ట్ 15న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం ముంబయిలో చిత్రీకరణ జరుగుతున్నది. ఈ షెడ్యూల్‌తో ప్యాచ్‌వర్క్ మినహా షూటింగ్ మొత్తం పూర్తికానుంది. ముంబయి షెడ్యూల్‌లో ప్రభాస్‌తో పాటు చిత్ర ప్రధాన తారాగణమంతా పాల్గొంటుండగా కీలక ఘట్టాలను తెరకెక్కిస్తున్నారు.




# ఆర్ట్స్ కళాశాల జర్నల్ ఆవిష్కరణ

- 26న వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహణ
- ఏయూ వీసీ నాగేశ్వర రావు



ఆంధ్రా యూనివర్సిటీః ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల జర్నల్‌ను వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు సోమవారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీలో కళాశాలలకు అనుబంధంగా జర్నల్స్‌ను తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. కళాశాలల పరిధిలో జరిగే పరిశోధన వ్యాసాలను వీటిలో ముద్రించడం జరుగుతుందన్నారు. అత్యున్నత నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వీటిని తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు, ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, ఆచార్య పి.బాబి వర్ధన్, జర్నల్ ఎడిటోరియల్ అసిస్టెంట్ డాక్టర్ జి.కె.డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**వర్సిటీ ఆవిర్భావ దినోత్సవానికి ఏర్పాట్లు..**

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆవిర్భావ దినోత్సవం ఈ నెల 26వ తేదీన నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వీసీ ఆచార్య నాగేశ్వర రావు తెలిపారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఉదయం 10 గంటల నుంచి నిర్వహిస్తామన్నారు. వర్సిటీలో 80 సంవత్సరాలు వయసు కలిగిన వర్సిటీ విశ్రాంత ఆచార్యులు, బోధనేతర సిబ్బందిని సత్కరించడం జరుగుతుందన్నారు.

### ఎండలను దృష్టిలో ఉంచుకొని జిల్లాల్లో విరివిగా

# చలివేంద్రాలను ఏర్పాటు గావించాలి

- ప్రజలు వడదెబ్బకు గురికాకూడదు
- ప్రాణహాని జరగకుండా ముందుజాగ్రత్తలు
- నీటిని పరిశీలించాకే పంపిణీ చేయండి
- ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశాల జారీ
- జిల్లా కలెక్టర్ కె.భాస్కర్

విశాఖపట్నం: ఎండల వలన వడదెబ్బకు గురయి ఎవరూ చనిపోకుండా చలివేంద్రాలను ఏర్పాటు గావించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టరు, జి.వి.ఎం సి అధికారులను జిల్లా పంచాయితీ అధికారి మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ ఈ విషయమై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జి.వి.ఎం.సి పరిధిలో 250 చలివేంద్రాలను, షెడ్‌లను ఏర్పాటు గావించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి 500 జనాభాకు ఒకటి చొప్పున గ్రామ పంచాయితీలలో చలివేంద్రాలను ఏర్పాటు గావించాలన్నారు. నీటి సరఫరా ట్యాంకర్ల నీటి శాంపిల్స్ పరీక్షించిన తదుపరి మాత్రమే పంపిణీ గావించాలని సూపరింటెండెంట్ ఇంజనీర్ (రూరల్ వాటర్ సప్లయి)ను ఆదేశించారు. వడ దెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, తగిలితే ఏం చెయ్యాలో వివరిస్తూ జి.వి.ఎం.సి. మరియు గ్రామీణ ప్రాంతాలలో హోర్డింగ్స్ ఏర్పాటు గావించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టరు జి.సృజన, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. గున్నయ్య మరియు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఒక్క మెరుపుదాడితో పాక్ మారిపోదు

- కశ్మీర్‌పై పాక్ జోక్యం ప్రమాదకరం
- సమయం చూసి పాక్‌కు బుద్ధిచెప్పాలి
- మాజీ లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ హూడా



దిల్లీ: రెండేళ్ల క్రితం పాకిస్థాన్‌పై భారత్ చేసిన మెరుపు దాడులను ఎవరూ మర్చిపోలేరు. ఆ ప్రతీకార చర్యలకు సూత్రధారి అయిన మాజీ ఉత్తర ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ హూడా మరోసారి ఆ దాడుల గురించి మాట్లాడారు. పాకిస్థాన్‌తో చర్చలు జరపడం వ్యూహంతో కూడుకున్నదని ఆయన అభిప్రాయపడ్డారు. ఓ చర్చావేదికలో పాల్గొన్న ఆయన భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న పరిస్థితులపై మాట్లాడారు.

ఒక్క మెరుపు దాడితో పాకిస్థాన్ తన ప్రవర్తనను మార్చుకుంటుంది నుకోవడం పొరపాటు. పాకిస్థాన్‌ను సరైన గాడిలో పెట్టాలంటే ఎక్కువ సమయం కేటాయించాల్సి ఉంటుంది.

సరైన వ్యూహాలతో ముందుకెళ్లాలి. కశ్మీర్‌లో మునుపటి కంటే జాతి వాదం, ఉద్రేకం పెరిగి పోతున్నాయి. రెండు ప్రాంతాలను చూసుకుని దీనిపై చర్చించాలి.

కశ్మీర్ విషయంలో పాక్ జోక్యం ఎంతో ప్రమాదకరం. అగ్నికి ఆజ్యం పోసినట్లవుతుంది. ఇక భారత్ కూడా జమ్ముకశ్మీర్‌ను వదులుకోవడానికి సిద్ధంగా లేదు.

కాబట్టి పాక్‌తో దీర్ఘకాలిక చర్చలకు మన దేశం సిద్ధంగా ఉండాలి అని అభిప్రాయపడ్డారు.

### ప్రజాధనం దోచుకున్న వారికి

# శిక్ష తప్పదు

- యనమల వ్యాఖ్యలు బాధాకరం
- ప్రజాస్వామ్యం అభాసుపాలవుతోంది
- మా ప్రభుత్వం వస్తుంది.. పరిస్థితి మారుస్తాం
- వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం : కేబినెట్ నిర్ణయానికి అధికారులు వత్తాసు పలకాలని మంత్రి యనమల రామ కృష్ణుడు చెప్పడం దారుణమని వైఎస్సార్ సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ అన్నారు. వైకాపా సీనియర్ నేత బొత్స సత్తి బాబు విశాఖలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యంపై యనమల వ్యాఖ్యలు బాధాకరం అన్నారు. ఏపీలో జరిగినంత ఘోరమైన పాలన దేశంలో ఎక్కడ చూడలేదని విమర్శించారు. ఐదేళ్ల పాలనలో చంద్రబాబు లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. టీడీపీకి డబ్బు సర్దిన వారికే ప్రభుత్వ ధనాన్ని దోచిపెట్టారన్నారు. కాంట్రాక్టులనీ తన సామాజికి వర్గానికి చెందిని వారికే ఇచ్చుకున్నారని ఆరోపించారు.

హుద్ హుద్ తుపాన్ పేరుతో టీడీపీ నేతలు పేద ప్రజల భూములు దోచుకున్నారని ఆరోపించారు. 2014 నుంచి ఇప్పటి వరకు మాజీ సీఎస్‌లు చెప్పిన మాటలు వింటుంటే ప్రజాస్వామ్యం ఎంత అభాసుపాలైందో అర్థమవుతుందన్నారు. మాజీ సీఎస్ ఐవైఆర్, అజయ్ కల్లాం వ్యాఖ్యలకు చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్థిఖ శాఖ కార్యదర్శి రవిచంద్ర ఎందుకు సెలవుపై వెళ్లారని ప్రశ్నించారు. ప్రతిపక్షం కదలికలపై నిఘా కోసం పోలీస్ శాఖకు వేల కోట్లు కేటాయించారన్నారు. చంద్రబాబు యథేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. నెల రోజుల్లో ఖాళీ చేసే టీడీపీ ప్రభుత్వ అక్రమాలకు అధికారులు ఎవరూ సహకరించడవద్దని కోరారు. వైఎస్సార్‌సీపీ అధికారంలో వచ్చిన తర్వాత ప్రజాధనం దోచుకున్నవారికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

గత అయిదేళ్లలో చంద్రబాబు రాష్ట్ర ఆర్ధిక పరిస్థితిని చిన్నాభిన్నం చేశారనీ, నిధులు యధేచ్ఛగా మళ్లించారనీ బొత్స విమర్శించారు. ఆయన దగ్గర పని చేసిన ముగ్గురు చీఫ్ సెక్రటరీలు ఈ అవకతవకల గురించి బహిరంగంగా చెపుతున్నారన్నారు

ఐవైఆర్ కృష్ణారావు, అజేయకల్లం రిటైరయ్యాక చెపితే ప్రస్తుత చీఫ్ సెక్రటరీ ఎల్ వి సుబ్రమణ్యం పదవిలోకి రాగానే అవకతవకలను సరిచేసే పనిలో పడ్డారన్నారు. కానీ మంత్రులు ఆయన కాబినెట్ నిర్ణయాలను ప్రశ్నించరాదంటున్నారని, ఇది దారుణమనీ వ్యాఖ్యానించారు. ఆర్ధిక శాఖ కార్యదర్శి ఎందుకు సెలవులో పోయారో చెప్పాలన్నారు.

పది పదిహేను రోజుల్లో ఈ ప్రభుత్వం మారుతుంది. కనుక అధికారులు నియమ నిబంధనల మేరకు పని చేయాలి. దోచుకున్న వాళ్లందరిమీదా విచారణ జరుగుతుంది. ముఖ్యమంత్రి కూడా దీనికి అతీతం కాదు. కాంట్రాక్టర్లకు మేలు చేయటానికి బడ్జెట్ శాంక్షన్ లేకుండా 60 వేల కోట్లు అదనంగా ఖర్చు చేశారని చీఫ్ సెక్రటరీ చెప్పారన్నారు. ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు తగుదునమ్మా అని తాము చేసిందే సరైందని సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారు. యనమల గారూ? మీ అనుభవం అంతా ఏమైంది? అని ప్రశ్నించారు. లోకేష్‌కి భూములు ఎలా అడ్డగోలుగా కేటాయించారు? ఎకరం నలభైకోట్ల భూమి ఎందుకు కారు చౌకగా కట్టబెట్టారు?

**టీడీపీ దోపిడీ కొనసాగిస్తోంది**

ప్రజల మద్దతు కోల్పోయిన తెలుగుదేశం పార్టీ ఇంకా దోపిడీ కొనసాగిస్తోంది. దీన్ని సహించేది లేదు. విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటే వాటి ప్రకారం నిధులు ఖర్చు చేయాలి కదా? ఎందుకు మళ్లిస్తున్నారు? అందుకే మేము ఎన్నికల కమిషన్ కి, చీఫ్ సెక్రటరీకి, గవర్నర్ కి వినతి పత్రాలు ఇచ్చాం. తమకు ఎన్నికల్లో సాయం చేసిన వారికి ఇపుడు ప్రజల సొమ్ము దోచి పెడుతున్నారు. దీన్ని నిరోధించాలి

**బాబు గత అయిదేళ్ళలో లక్షల కోట్లు అప్పులు ఎలా తెచ్చారు? ఏం చేశారు?**

చంద్రబాబు గత అయిదేళ్లలో రెండు లక్షలకోట్ల రూపాయల అదనపు అప్పులు తెచ్చారు. వాటిని ఎవరికిచ్చారో లెక్కలు చెప్పాలి. మీ పార్టీకి సాయం చేసే వారికి అడ్డదారిలో దోచిపెట్టారా? వృధా చేశారా? పథకాలకు ఖర్చు పెట్టారా? చెప్పాలి అని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ విమర్శనాస్త్రాలు సంధించారు.

### హోటళ్లపై విజిలెన్స్

# ఆకస్మిక దాడులు

- నిల్వ ఉంచిన పదార్థాలు, కృత్రిమ రంగుల గుర్తింపు
- నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్ల వినియోగం
- యజమానులపై కేసులు నమోదు



గాజువాక: నిబంధనలకు వ్యతిరేకంగా నిల్వ ఉంచిన లేదా నాసిరకమైన ఆహార పదార్థాలను విక్రయించే హోటళ్ల యజమానులపై కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ డిఎస్పీ కె.శ్రావణి హెచ్చరించారు. సోమవారం గాజువాకలోని పలు హోటళ్లలో ఆమె సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు. స్థానిక గ్రాండ్ ఆల్ఫా, ఆలిఫ్ హోటళ్లలో తనిఖీలు నిర్వహించిన అనంతరం ఆమె మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాలలో ఒకేరోజు దాడులు నిర్వహించటం జరిగిందని, అందులో భాగంగా గాజువాకలోని రెండు హోటళ్లలో జరిపిన ఈ తనిఖీలలో ఫ్రీజర్‌లో నిల్వఉంచిన వండిన ఆహారపదార్థాలు, మాంసాహారాలతో పాటుగా హానికరమైన రసాయనాలతో కూడిన రంగులను ఆహార పదార్థాల తయారీలో వినియోగిస్తున్నట్లు గుర్తించామన్నారు. అలాగే గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్నారని ఆమె తెలిపారు. హోటళ్ల యజమానులు లాభాపేక్షతో ప్రజల ఆరోగ్యాలను నాశనం చేసేవిధంగా కల్తీ లేదా నిల్వవుంచిన ఆహార పదార్థాలను విక్రయించరాదని, అలా కాదని నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే కేసులకు గురికాక తప్పదని పేర్కొన్నారు.

**ఇటువంటి దాడులు కొనసాగుతాయి**

ఇకపై ఇటువంటి దాడులు కొనసాగుతాయన్న ఆమె యజమానులకు హెచ్చరికగా ఈ దాడులు ఉంటాయని.. భవిష్యత్తులో ఇదే పద్ధతి పునరావృతమైతే కొరడా జులిపిస్తామన్నారు. సంబంధిత ఆహార భద్రతా చట్టాల ప్రకారం పట్టుబడ్డ హోటళ్ల యజమానులపై చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు, ఆహార భద్రతా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### వనితా వాకర్స్ క్లబ్, వైశాఖి స్పోర్ట్స్ పార్క్ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం



మురళీనగర్: వనితా వాకర్స్ క్లబ్, వైశాఖి స్పోర్ట్సు పార్క్ సంయుక్తంగా సోమవారం మాక్స్ విజన్ వారిచే ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు ఉచిత నేత్ర వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో సుమారు 125 మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకున్నారు.

హాజరైన ప్రతీ ఒక్కరికి 250 యం.ల్ రాగి జావను వనితా వాకర్స్ క్లబ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం 101 ఏరియా వైస్ ప్రెసిడెంట్ వాకర్ రవీంద్ర ప్రారంభించారు. ఎలెక్ట్ గవర్నర్ పిల్లా అర్జునుడు, డిప్యూటీ గవర్నర్ ప్రమీల, స్పోర్ట్స్ పార్కు పాలక మండలి వనితా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు జె.ఉమాదేవి, కార్యదర్శి కె.మాధవి, కోశాధికారి ఇల్లూరు ఇందిర, ప్రోగ్రామ్ ఇంచార్జి డి.జ్యోత్స్న, వైస్ ప్రెసిడెంట్ జ్యోతి, వినీల, పద్మ, లక్ష్మీ ప్రసన్న, దుర్గాప్రసన్న, శకుంతల, భూదేవి, విజయలక్ష్మి, జయ, లలితా రెడ్డి, చంద్రకళ, ,సుధ, బిందురాణి మరియు,ఆరోహణ ట్రైబల్ సొసైటీ జనరల్ సెక్రెటరీ యూ.పి.పట్నాయక్, డైరెక్టర్ సురేఖ పట్నాయక్, మానవ సేవే మాధవసేవ కార్యదర్శి భానుప్రకాశ్, రామాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి సనపల వర్రప్రసాద్ మరియు మురళీనగర్ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com